PRAJASAKTI Regd.No. 15795/68
సిటీ◆
ప్రజాశక్తి
ప్రతి అక్షరం ప్రజల పక్షం
Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu
సంపుటి : 44 సంచిక : 73 | విజయవాడ, సోమవారం 14 అక్టోబర్ 2024 | 6 + 8 పేజీలు వెల : 5.50
Vol No | Vijayawada, Monday 14 October 2024 | Rs

నేడు మద్యం షాపులకు లాటరీ
- ఉదయం 8 నుంచి ప్రారంభం
- కేంద్రాల వద్ద గట్టి బందోబస్తు

2

రికార్డుల దసరా
- సంజు, సూర్య విశ్వరూపం
- ఉప్పల్‌లో భారత్ రికార్డు స్కోరు

6

పోరాడి ఓడిన భారత్
- కీలక మ్యాచ్‌లో ఆస్ట్రేలియాపై ఓటమి

భారత్‌లో ఆకలి కేకలు
- ప్రపంచ సూచీలో 105వ స్థానం
- పొరుగు దేశాల కంటే ఘోరం
- పోషకాహార లోపాలతో చిన్నారుల విలవిల

న్యూఢిల్లీ : భారతావనిలో పట్టెడన్నం కోసం పేదల ఆక్రందనలు మిన్నంటుతున్నాయి. ఉజ్వల భవిష్యత్తుకు దారులు వేసుకోవాల్సిన చిన్నారులు గుప్పెడు మెతుకుల కోసం యాచకులుగా మారిపోతున్నారు. ప్రపంచ ఆకలి సూచీ (జిహెచ్‌ఐ) లో మన స్థానం నానాటికీ దిగజారిపోతోంది. 2024వ సంవత్సరానికి సంబంధించి విడుదలైన 19వ జిహెచ్‌ఐలో భారత్ 105వ స్థానంలో (మొత్తం 127 దేశాలు) నిలిచింది. పొరుగున ఉన్న నేపాల్, శ్రీలంక, మయన్మార్, పాకిస్తాన్, ఆఫ్ఘనిస్తాన్ కంటే వెనుకబడిపోయింది.

పురోగతి సాధిస్తున్నా...

'కన్‌సర్న్ వరల్డ్‌వైడ్', 'వెల్త్ హంగర్‌లైఫ్' సంయుక్తంగా ప్రచురిస్తున్న జిహెచ్‌ఐ సిరీస్ తక్షణం దృష్టి సారించాల్సిన అంశాలను ప్రస్తావించింది. ఈ సంవత్సరపు నివేదికలో భారత్ స్కోరు 27.3. దేశంలో ఆకలి తీవ్రత ఏ స్థాయిలో ఉన్నదో ఇది ప్రతిబింబిస్తోంది. ఇటీవలి సంవత్సరాలలో పౌష్టికాహార లోపంతో బాధపడుతున్న వారి సంఖ్య పెరిగిందని నివేదిక తెలిపింది. 2016వ సంవత్సరపు జిహెచ్‌ఐ స్కోరు 29.3తో పోలిస్తే ప్రస్తుత స్కోరు మెరుగైనప్పటికీ అది ఇప్పటికీ 'తీవ్రత' కేటగిరీలోనే ఉంది. పొరుగు దేశాల కంటే బాగా వెనుకబడి ఉంది.

చిన్నారులలో పోషక లోపాలు

చిన్నారులలో పోషకాహార లోపం విషయంలో మన దేశం ఇప్పటికీ అనేక సవాళ్లు ఎదుర్కొంటోంది. ప్రపంచంలో మనదే అత్యధిక చైల్డ్ వేస్టింగ్ రేటు (ఐదు సంవత్సరాల లోపు వయసున్న పిల్లలలో ఎత్తుకు తగిన బరువు లేకపోవడం). మన దేశంలో చిన్నారుల కుంగుబాటు రేటు 35.5 శాతంగా ఉంది. ఐదు సంవత్సరాలలోపు వయసున్న పిల్లలలో 2.9 శాతం మంది మృత్యువాత పడుతున్నారు. 13.7 శాతం మంది పౌష్టికాహార లోపంతో బాధపడుతున్నారు.

2030 నాటికి ఆకలిని నిర్మూలించడం సాధ్యమేనా?

ప్రపంచ దేశాలలో ఆకలిని తగ్గించే విషయంలో 2016 నుండి పురోగతి లేదని నివేదిక ప్రస్తావించింది. 2030 నాటికి ఆకలిని పూర్తిగా నిర్మూలించాలన్న లక్ష్యాన్ని చేరుకోవడం సాధ్యం కాకపోవచ్చునని స్పష్టం చేసింది. ఎందుకంటే ఆకలిపై 127 దేశాలలో అధ్యయనం జరపగా 42 దేశాలు నేటికీ 'తీవ్ర' లేదా 'ఆందోళనకర' స్థాయిలోనే ఉన్నాయి.

ఈ మూడింటికీ లింకు

ఆకలి, వాతావరణ మార్పులు, లింగ అసమానత్వం... ఈ మూడింటి మధ్య నేరుగా సంబంధం ఉన్నదని నివేదిక ఎత్తిచూపింది. వివక్షాపూరితమైన నిబంధనలు, లైంగిక హింస అనేవి మహిళలను, మైనారిటీలను ప్రమాదంలో పడేస్తున్నాయని, వారికి ఆహార, పోషకాహార భద్రత లభించడం లేదని తెలియజేసింది. ఈ సవాళ్లను అధిగమించేందుకు వారు చేస్తున్న ప్రయత్నాలకు వాతావరణ మార్పుల ప్రభావం ప్రతిబంధకంగా ఉంటోందని నివేదిక చెప్పింది.

ముగిసిన దసరా ఉత్సవాలు

3

ప్రొఫెసర్ సాయిబాబా కన్నుమూత
- గాంధీ ఆస్పత్రికి నేడు భౌతికకాయం అప్పగింత

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

ఉపా చట్టం కింద సుదీర్ఘ కాలం పోలీసు నిర్బంధానికి గురైన ఢిల్లీ యూనివర్సిటీ మాజీ ప్రొఫెసర్, మానవ హక్కుల ఉద్యమ కారుడు, రచయిత జిఎన్ సాయిబాబా (58) హైదరాబాద్‌లో కన్నుమూశారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన్ను వారం రోజుల క్రితం నిమ్స్‌లో చేర్చారు. చికిత్స పొందుతూనే శనివారం రాత్రి 8..30 గంటల ప్రాంతంలో ఆయన తుది శ్వాస విడిచారు. ఆయనకు భార్య వసంత, కుమార్తె మంజీర ఉన్నారు. భౌతికకాయాన్ని సోమవారం ఉదయం తొమ్మిది గంటలకు గన్‌పార్క్ వద్దకు తీసుకువెళ్తారు. అక్కడ నుండి మౌలాలీ, జవహర్‌నగర్‌లోని సాయిబాబా నివాసం శ్రీనివాస హైట్స్ అపార్ట్‌మెంట్‌కు చేరుస్తారు. మధ్యాహ్నం రెండు గంటల వరకు ప్రజల సందర్శనార్థం అక్కడ ఉంచి, ఆ తరువాత ప్రదర్శనగా భౌతికదేహాన్ని గాంధీ ఆస్పత్రికి తీసుకువచ్చి అప్పగించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. సాయిబాబా నేత్రాలను ఎల్‌వి ప్రసాద్ కంటి ఆస్పత్రికి ఇప్పటికే దానం చేశారు. సాయిబాబా మృతిపట్ల రాజకీయ, ప్రజాసంఘాల నాయకులు సంతాపం తెలిపారు.

ప్రజాసమస్యల పరిష్కారం కోసం
నవంబర్ 1 నుంచి 7 వరకు ప్రజాపోరు
8న కలెక్టరేట్లు, మండల కార్యాలయాల వద్ద ధర్నాలు
- ఈ నెల 18న విద్యుత్ కార్యాలయాల వద్ద నిరసనలు
- సిపిఎం రాష్ట్రకమిటీ పిలుపు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

అధిక ధరలు, నిరుద్యోగం, మహిళలు-పిల్లలు-దళితులపై అత్యాచారాలు, జమిలి ఎన్నికలు, విశాఖ ఉక్కు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా నవంబర్ 1 నుంచి 7వ తేది వరకు రాష్ట్రవ్యాప్తంగా 'ప్రజాపోరు' పేరుతో ఇంటింటికీ ప్రచార కార్యక్రమం నిర్వహించాలని , 8వ తేది జిల్లా కలెక్టరేట్లు, మండల కార్యాలయాల వద్ద ధర్నాలు చేపట్టాలని సిపిఎం రాష్ట్ర కమిటీ పిలుపునిచ్చింది.

అక్టోబర్ 10,11 తేదిల్లో ఎం.ఏ గఫూర్ అధ్యక్షతన సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సమావేశం జరిగింది. ఆ సమావేశ నిర్ణయాలను సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్ బాబురావు విజయవాడలోని బాలోత్సవ భవన్‌లో ఆదివారం విలేకరుల సమావేశంలో వివరించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ గత ప్రభుత్వానికి భిన్నమైన పాలన అందిస్తామన్న టిడిపి కూటమి వాగ్దానం అమల్లోకి రాలేదనిచెప్పారు. గత నెల రోజుల్లోనే ధరలు సామాన్యులకు అందుబాటులో లేని విధంగా ఆకాశానికంటాయని చెప్పారు. దసరా పండగ కొనుగోళ్లలోనూ ధరల ప్రభావం కనిపించిందన్నారు. ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా ఉల్లి పాయలు, వంట నూనెలతో సహా ఇతర నిత్యావసర వవస్తువులను సరసమైన ధరలకు అందించాలని డిమాండ్ చేశారు.

రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఉద్యోగాలు వస్తాయని ఎదురుచూస్తున్న యువత నిరాశకు గురవుతోందని చెప్పారు.

'ప్రజాపోరు' కార్యక్రమం వివరాలను మీడియాకు తెలియజేస్తున్న శ్రీనివాసరావు, సిహెచ్ బాబురావు

అక్టోబర్‌లో ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేస్తామని రాష్ట్రప్రభుత్వం ప్రకటించి ఇప్పుడు జనవరికి వాయిదా వేసిందన్నారు. ఎపిపిఎస్‌సికి ఛైర్మన్ లేకపోవడంతో నియామకాలు జరుగుతాయో, లేదోనన్న ఆందోళన నిరుద్యోగుల్లో నెలకొందని అన్నారు. కోచింగ్‌లు తీసుకున్న యువత అమోయమంలో ఉందని, వెంటనే రిక్రూట్‌మెంట్ ప్రారంభించి, ఉద్యోగాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పిపిపి పేరుతో మెడికల్ కళాశాలలను ప్రైవేటు పరం చేయాలన్న నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని కోరారు.

ఉచిత ఇసుక పేరు చెప్పి గతం కంటే రెట్టింపు ధర చేశారని పేర్కొన్నారు. ఉచిత ఇసుక అంటూనే ప్రైవేటు వారికి, అధికారంలో ఉన్న వారి అనుయాయులక రీచ్‌లు అప్పగించడం దారుణమని చెప్పారు. 'ఇది ఒక రకంగా మాఫియా. పాత ఎంఎల్‌ఏ పోయి కొత్త ఎంఎల్‌ఏ వచ్చారు. పాత ముఖం స్థానంలో కొత్త ముఖం..అంతే' అని అన్నారు. ఉచిత ఇసుకకు జిఎస్టి పేరుతో టెండర్లు పిలవడం ఏమిటో అర్థం కావడం లేదన్నారు.రాష్ట్రంలో మహిళలు, చిన్నారులపై అత్యాచారాలు పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఆచూకి కనపడని ఆడపిల్లల సంఖ్య పెరుగుతుందని పేర్కొన్నారు. మద్యం బెల్ట్ షాపులకు ఎమ్మెల్యేలు అనధికారికంగా వేలం నిర్వహిస్తున్నారని చెప్పారు.అవినీతి విచ్చలవిడిగా సాగుతోందన్నారు. గత ప్రభుత్వానికి ఇప్పటికి తేడా ఏమిటనే ప్రశ్న ప్రజల్లో మొదలైందన్నారు.ఉపాధ్యాయులు, ఉద్యోగులపై గత ప్రభుత్వం లానే ఈ ప్రభుత్వంలో కూడా వేధింపులు ఉన్నాయని చెప్పారు. జమిలి ఎన్నికలు రాష్ట్రాల హక్కులను దెబ్బతీస్తాయని, ప్రజాస్వామ్యానికి విఘాతం కలుగుతుందని అన్నారు. దీనిని టిడిపి ప్రభుత్వం బలపరచడం గర్హనీయమని అన్నారు.

విశాఖస్టీల్ ప్లాంట్ పరిరక్షణ విషయంలో ముఖ్యమంత్రి స్పందన సంతృప్తికరంగా లేదన్నారు. ప్రైవేటీకరణ జరగదనే విశ్వాసం ప్రజల్లో కలిగించలేకపోయారని, ఇంకా మార్గాలను అన్వేషిస్తున్నామంటూ నాన్చుడు ధోరణితో ఉన్నారన్నారు. ప్రైవేటీకరణ చేయకుండా ఉండటానికి కార్మిక యూనియన్లు అనేక మార్గాలు చెబుతున్నాయని వారితో చర్చలు జరిపి, కేంద్రం కుట్రను తిప్పి కొట్టాలన్నారు. పోలవరం,రాజధాని నిధులపై ఒక్కోసారి ఒక్కో విధంగా రాష్ట్ర పభుత్వం మాట్లాడుతుందని చెప్పారు. ప్రపంచ బ్యాంకు నిధులు ఇస్తుందని చెబుతున్నారని, వీటిని కేంద్రం భరిస్తుందా? రాష్ట్రం తీరుస్తుందో మిగతా 2లో

ధరల నియంత్రణకు చర్యలు
- విజిలెన్స్ క్రియాశీలకంగా పనిచేయాలి
- సిఎం చంద్రబాబు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

నిత్యావసర వస్తువుల ధరల నియంత్రణకు అవసరమైన అన్ని చర్యలూ తీసుకోవాలని అధికారులను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారు. ధరల భారం ప్రజలపై పడకుండా సివిల్ సప్లైశాఖ, వ్యవసాయ, మార్కెటింగ్ శాఖలపై సమీక్షించారు. ఈ సందర్భంగా సిఎం మాట్లాడుతూ.. ధరల నియంత్రణ విషయంలో ప్రజలకు ఉపశమనం కల్పించేలా చర్యలు ఉంటేనే వారు హర్షిస్తారని, ఆ స్థాయిలో అధికారులు ప్రణాళికలు అమలు చేయాలని ఆదేశించారు. విజిలెన్స్ డిపార్టుమెంట్ క్రియాశీలకంగా పనిచేయాలని, వ్యాపారులు కూడా సహకరించేలా చూడాలని అధికారులకు సిఎం సూచించారు. మార్కెట్ ఇంటర్వెన్షన్ ద్వారా సాధ్యమైనంత వరకు ప్రజలపై నిత్యావసరాల భారం పడకుండా చూడాలని ఆదేశించారు. డిమాండ్, సప్లై మధ్య వ్యత్యాసానికి గత కారణాలను విశ్లేషించి చర్యలు చేపట్టాలని, ధరలు పెరిగిన తర్వాత తగ్గించే ప్రయత్నం చేయడం, సబ్సిడీలో అందించడం కంటే, మూడు శాఖలు నిరంతర పర్యవేక్షణ ద్వారా ధరల పెరుగుదలను ముందుగానే గ్రహించి అందుకు తగిన విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. నిత్యావసరాల ధరల నియంత్రణకు, తాత్కాలికంగా, దీర్ఘకాలికంగా చేపట్టాల్సిన చర్యలపై అధికారులతో ముఖ్యమంత్రి చర్చించి పలు సూచనలు చేశారు. బ్లాక్ మార్కెటింగ్‌కు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రాష్ట్రంలో పామాయిల్, కూరగాయలు, పప్పుల వంటి ఉత్పత్తులు పెంచేందుకు వ్యవసాయశాఖ ప్రత్యేక ప్రణాళిక అమలు చేయాలని సూచించారు. పెద్దయెత్తున గిడ్డంగులను అందుబాటులోకి తేవడం ద్వారా రైతులకు, వినియోగదారులకు కూడా న్యాయం చేయొచ్చని సిఎం సూచించారు. నిత్యావసర వస్తువుల ధరల భారం తగ్గించేందుకు ఇప్పటి వరకు తీసుకున్న చర్యలను ముఖ్యమంత్రికి అధికారులు వివరించారు. రైతు బజార్లలో కౌంటర్ల ద్వారా చేపట్టిన అమ్మకాలపై జరిగిన చర్చలో పామాయిల్, సన్‌ఫ్లవర్ ఆయిల్, కందిపప్పు, టమోటా, ఉల్లిపాయలు రైతు బజార్లలో కౌంటర్లు ఏర్పాటు చేసి మార్కెట్ ధర కంటే రూ.10 నుంచి రూ.15 తక్కువకు అమ్మకాలు చేస్తున్నట్లు అధికారులు వివరించారు. ఈ సమీక్షలో పౌరసరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ హాజరుకాగా, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, సిఎస్ నీరబ్‌కుమార్ ప్రసాద్ హాజరయ్యారు.

పౌరసరఫరాల శాఖపై సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న చంద్రబాబు, చిత్రంలో మంత్రి నాదెండ్ల మనోహర్

నేటి నుంచి పల్లెపండగ

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

గ్రామాల్లో అభివృద్ధి పనులు చేపట్టేందుకు పంచాయతీరాజ్‌శాఖ ఆధ్వర్యాన రూపొందించిన 'పల్లెపండగ-పంచాయతీ వారోత్సవాలు' కార్యక్రమం ఈ నెల 14 నుంచి 20వ తేదీ వరకూ నిర్వహించనున్నారు. ఈ మేరకు స్థానిక ఎమ్మెల్యేల సూచనలతో నియోజకవర్గాల వారీ షెడ్యూల్‌ను అధికారులు రూపొందించారు. కార్యక్రమంలో రూ.30 వేల కోట్ల వ్యయంతో 4,500 అభివృద్ధి పనులు చేపట్టాలని నిర్ణయించారు. గతంలో జరిగిన గ్రామ సభల్లో ఈ పనులను ఎంపిక చేశారు. ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ పెనమలూరు నియోజకవర్గంలోని కంకిపాడు గ్రామంలో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు. గ్రామ పంచాయతీల్లో ఈ కార్యక్రమంలో చేపట్టిన, పూర్తి చేసిన పనుల వివరాలను ప్రజలు సులువుగా తెలుసుకునేందుకు బోర్డులు ఏర్పాటు చేయనున్నారు. మరోవైపు ఉపాధి పథకంలో నిబంధనలకు అనుగుణంగా పనులు చేపట్టాలని, వాటి వివరాలను, జియో ట్యాగింగ్‌ను పిఆర్1 యాప్‌లో నమోదు చేయాల్సి ఉందని, సోషల్ ఆడిట్ అనుంతరమే బిల్లుల చెల్లింపు జరుగుతుందని ఇప్పటికే విడుదల చేసిన ఉత్తర్వుల్లో వెల్లడించారు.

ఎన్‌సిపి నేత దారుణ హత్య
తమ పనేనన్న బిష్ణోయ్ గ్యాంగ్

ముంబయి : మహారాష్ట్రలో ఎన్‌సిపి నేత, మాజీ మంత్రి బాబా సిద్ధిఖీని (66) దుండగులు శనివారం రాత్రి కాల్చి చంపిన ఘటన రాజకీయ ప్రకంపనలు రేపుతోంది. ఎమ్మెల్యేగా వున్న ఆయన కుమారుడు జీషన్ సిద్ధిఖీ నివాసం ఎదుట ఈ దాడి జరిగింది. దుండగులు ఆయనపై మొత్తం ఆరు రౌండ్లు కాల్పులు జరిపారని, వాటిలో మూడు ఆయనకు తగిలాయని పోలీసులు తెలిపారు. కాల్పుల కోసం ఉపయోగించిన 9 ఎంఎం తుపాకీని వారు స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటన జరిగిన వెంటనే సిద్ధిఖీని ఆస్పత్రికి తరలించినా ప్రయోజనం లేకపోయింది. కూపర్ ఆస్పత్రిలో సిద్ధిఖీ భౌతిక కాయానికి పోస్ట్‌మార్టం నిర్వహించిన అనంతరం స్వగృహానికి తరలించారు. ఆయన భౌతిక కాయానికి ఆదివారం రాత్రి అధికార లాంఛనాలతో అంత్యక్రియలు జరిగాయి.

సిద్ధిఖీ హత్యకు సంబంధించి పోలీసులు ఇద్దరిని అరెస్ట్ చేశారు. పరారీలో ఉన్న మరో హంతకుడి కోసం ముమ్మరంగా గాలిస్తున్నారు. ఇది చాలా దురదృష్టకరమైన సంఘటన అని ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే చెప్పారు. నిందితులను హర్యానాకు చెందిన గుర్మయిల్ బల్జిత్ సింగ్ (23), ఉత్తరప్రదేశ్‌కు చెందిన మరో నిందితుడిని గుర్తించారు.

గుర్మయిల్ నాలుగేళ్లుగా జైలులోనే ఉన్నాడని, బెయిల్ ఎలా వచ్చిందో తెలియడం లేదని అతని తల్లి

చెప్పారు. అతనితో తమ కుటుంబానికి ఎలాంటి సంబంధం లేదని ఆమె తెలిపారు. ఈ ఘటన వెనుక గ్యాంగ్‌స్టర్ లారెన్స్ బిష్ణోయ్ ప్రమేయంపై కూడా ముంబయి పోలీసులు ఆరా తీస్తున్నారు. విచారణలో సహకరించేందుకు ఢిల్లీ పోలీసులు ప్రత్యేక బృందాన్ని పంపారు. ఫోరెన్సిక్ నిపుణుల బృందం సంఘటనా స్థలాన్ని పరిశీలించి ఆధారాలు సేకరించింది. సిద్ధిఖీని చంపింది తామేనని బిష్ణోయ్ గ్యాంగ్ ప్రకటించింది.

ప్రతిపక్షాల మండిపాటు

పదిహేను రోజుల క్రితమే సిద్ధిఖీని హత్య చేస్తామంటూ బెదిరింపులు రావడం, ఆయన కదలికలపై రెక్కీ కూడా నిర్వహించారు. దీంతో ఆయనకు వై కేటగిరీ భద్రత కల్పించారు. సిద్ధిఖీ మృతిపై పలువురు ప్రతిపక్ష నేతలు ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయని వారు ఆరోపించారు. ఘటనకు రాష్ట్ర హోం మంత్రి బాధ్యత వహించాలని ప్రతిపక్ష నేత మిగతా 2లో

ఐరాస చీఫ్‌పై నిషేధం ఆందోళనకరం
- గుటెర్రస్‌కు 104 దేశాల మద్దతు
- ఆ లేఖపై సంతకం చేయని భారత్

న్యూఢిల్లీ: ఇరాన్, హమాస్‌పై పక్షపాతం చూపుతున్నారని ఆరోపిస్తూ ఐక్యరాజ్య సమితి సెక్రటరీ జనరల్ ఆంటోనియో గుటెర్రెస్‌ను పర్సనాలిటీ నాన్ గ్రేటా (పిఎన్‌జి)గా ఇజ్రాయిల్ ప్రకటించడాన్ని 104 దేశాలు, ఆఫ్రికన్ యూనియన్ తీవ్రంగా ఖండించాయి. ఈ మేరకు రూపొందించిన లేఖపై సంతకం చేసేందుకు భారతదేశం నిరాకరించింది. స్వతంత్ర విదేశాంగ విధానాన్ని అనుసరిస్తూ, పాలస్తీనాకు మద్దతు పలికిన నాటి విధానాలకు తూట్లు పొడిచే చర్యను మరోసారి మనదేశంలోని మోడీ ప్రభుత్వం అనుసరించింది.

'పర్సనాలిటీ నాన్ గ్రేట్ (పిఎన్‌జి)గా ఐరాస చీఫ్ గుటెర్రస్‌ను ఇటీవల ఇజ్రాయెల్ విదేశాంగ మంత్రి కాట్జ్ ప్రకటించారు. ఇరాన్ హేయమైన దాడిని, హమాస్ హత్యాకాండను ఖండించనందున ఇజ్రాయెల్ భూభాగంలోకి ప్రవేశించకుండా నిషేధించినట్లు పేర్కొన్నారు. ఈ అంశంపై గుటెర్రస్ స్పందిస్తూ, ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి సమావేశంలో, ఇజ్రాయెల్‌పై ఇరాన్ క్షిపణి దాడులను పలుమార్లు తీవ్రంగా ఖండించినట్లు గుర్తు చేశారు. అనంతరం ఐరాస సెక్రటరీ జనరల్ ప్రతినిధి మాట్లాడుతూ, ఈ ప్రకటనను "ఇజ్రాయిల్ విదేశాంగ మంత్రి రాజకీయ ప్రకటన"గా భద్రతా మండలి సభ్యదేశాలు చూశాయని చెప్పారు.

గుటెర్రెస్‌కు మద్దతుగా ఒక లేఖపై ఐక్యరాజ్య సమితి సభ్యదేశాల నుంచి సంతకాలు సేకరించేందుకు దక్షిణ అమెరికా దేశమైన చిలీ చొరవ చూపింది. "ఈ లేఖపై సంతకం చేసిన సభ్యదేశాలమైన మేము, ఇజ్రాయెల్ విదేశాంగ మంత్రి ఇటీవల సెక్రటరీ జనరల్‌ను పర్సనాలిటీ నాన్ గ్రేటాగా ప్రకటించడం పట్ల మా తీవ్ర ఆందోళనను, ఖండనను తెలియజేస్తున్నాము. ఇటువంటి చర్యలు ఐక్యరాజ్యసమితి తన ఆదేశాలను అమలు చేసే సామర్థ్యాన్ని బలహీనపరుస్తాయి. ఇందులో సంఘర్షణలకు మధ్యవర్తిత్వం వహించడం, మానవతా మద్దతును అందించడం మిగతా 2లో

అత్తా, కోడలిపై గ్యాంగ్‌రేప్
- హిందూపురం సమీపంలో దారుణం
- పోలీసుల అదుపులో నలుగురు నిందితులు?

3

పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించాలి
- గోపీమూర్తి పరిచయ సభలో వక్తల పిలుపు

దేవరగట్టులో ఆగని రక్తపాతం
కర్రల సమరంలో 95 మందికి గాయాలు

ప్రజాశక్తి -హొళగుంద (కర్నూలు)

కర్నూలు జిల్లా హొళగుంద మండల పరిధిలోని నెరణికి, నెరణికితండా, కొత్తపేట కొండ గుహలో వెలసిన దేవరగట్టు మల్లేశ్వరుని జైత్రయాత్ర (కర్రల సమరం) శనివారం అర్ధరాత్రి జరిగింది. జైత్ర యాత్రలో రింగ్ కర్రలు, అగ్నిదివిటీల ఆవిరి తగిలి 95 మందికి గాయాలయ్యాయి. ఇందులో 25 మందికి తీవ్ర గాయాలు కావడంతో మెరుగైన చికిత్స కోసం ఆలూరు, ఆదోని ప్రభుత్వ ఆసుపత్రులకు తరలించారు. 800 మంది పోలీసులు ఉన్నప్పటికీ రింగ్ కర్రలను దేవరగట్టుకు రాకుండా అడ్డుకోలేకపోయారు. మాలమల్లేశ్వర జైత్రయాత్రను నిర్వహించేందుకు నెరణికి, నెరణికి తండా, కొత్తపేట గ్రామస్తులు శనివారం అర్ధరాత్రి 12 గంటల సమయంలో పాల బండకు చేరుకొని ఉత్సవాలను ప్రశాంతంగా జరిగేందుకు ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా అన్నదమ్ములవలె ఉండాలని, పాత కక్షలు పట్టించుకోకూడదని పాలతో బాస (తీర్మానం) తీసుకుంటారు. అక్కడి నుంచి కొండపైకి వెళ్లి, ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. అనంతరం జైత్ర యాత్రలో భాగంగా విగ్రహాలను ఊరేగింపుగా తీసుకొస్తున్న సమయంలో విగ్రహ మూర్తులను దక్కించుకునేందుకు ఒకరిని ఒకరు రింగ్ కర్రలతో కొట్టుకున్నారు. మరోవైపు కర్రల సమరంలో కర్ణాటక మద్యం ప్యాకెట్లు, నాటుసారా ఏరులై పారాయి. రింగ్‌కర్రలు, అగ్ని దివిటీలకు బలమైన గాయాలు అయిన వారు చికిత్స పొందున్నారు. ఉత్సవం తొక్కిసలాటలో లింగంపల్లి గ్రామానికి చెందిన మల్లికార్జునకు కాలు విరిగింది. హొళగుందకు చెందిన ఊతప్ప తలకు తీవ్ర గాయమవ్వడంతో ఆదోని ఆసుపత్రికి తరలించారు. ప్రతి ఏడాదిలాగే ఈసారి కూడా రక్తపాతం ఆగలేదు.

విగ్రహమూర్తులను దక్కించుకునేందుకు కర్రల సమరానికి దిగిన నెరణి, నెరణికి తండా, కొత్తపేట గ్రామస్తులు

భద్రతా లోపంతోనే రైల్వే ఉద్యోగులపై దాడులు

- సిఐటియు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాత్రి వేళల్లో విజయవాడ రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతాలు, యార్డులు, డిపోల వద్ద భద్రత లోపించడం వల్లే రైల్వే ఉద్యోగులు ప్రాణాలు కోల్పోవలసి వస్తుందని సిఐటియు రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి ఎ.వి.నాగేశ్వరరావు, సి.హెచ్ నర్సింహులు అన్నారు. విజయవాడ రైల్వే లోకో పైలెట్ డి.ఎబినేజర్ ఈ నెల 10వ తేదీన రైల్వే యార్డు క్యాబిన్ వద్ద అసాంఘిక శక్తుల చేతుల్లో మృతి చెందడం భద్రతా వైఫల్యమేనని, రైల్వే పోలీసులు, అధికారులు ఈ ఘటనకు బాధ్యత వహించాలని ఆదివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో సిఐటియు రాష్ట్ర కమిటి డిమాండ్ చేసింది. ఘటనపై సమగ్ర విచారణ చేసి నేరస్తులపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. లోకో పైలెట్ కుటుంబానికి అందాల్సిన శాఖాపరమైన పరిహారంతోపాటు అధనంగా రూ.కోటి నష్టపరిహారం అందించాలని కోరారు. యార్డులో లోకో సిబ్బందికి గతంలో ఉన్న జీపు సౌకర్యాన్ని పునరుద్ధరించడం, నైజాం గేటు వద్ద పోలీసు సిబ్బందిని ఏర్పాటు చేయడం వంటి చర్యలు వెంటనే చేపట్టాలని రైల్వే అధికారులను కోరారు.

లోకో పైలెట్ హత్య కేసులో దోషిని శిక్షించాలి

- వివిఎల్ నరసింహులు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

విజయవాడ రైల్వే స్టేషన్ వద్ద లోకో పైలెట్ డి ఎబినేజర్‌ను దారుణంగా హత్య చేసిన వారిని కఠినంగా శిక్షించాలని, రైల్వే సిబ్బంది ప్రాణాలు కాపడటానికి భద్రతా చర్యలు తీసుకోవాలని రైల్వే కాంట్రాక్టు వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ డిమాండ్ చేసింది. ఈ మేరకు ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు వి ఉమామహేశ్వరరావు, జనరల్ సెక్రటరీ వివిఎల్ నరసింహులు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. యార్డులు, డిపోల వద్ద సెక్యూరిటీ కొరవడటం, పెట్రోలింగ్ లేకపోవడం, యార్డులో లోకో సిబ్బందికి గతంలో ఉన్న వాహనం సౌకర్యం తీసివేయడంతోపాటు నైజాం గేటు వద్ద స్థానిక పోలీస్ ఫోర్స్‌ను తీసివేయడంతో బ్లేడ్ బ్యాచ్, గంజాయి బ్యాచ్, అసాంఘిక శక్తులకు విజయవాడ రైల్వే స్టేషన్ నిలయంగా మారిందని పేర్కొన్నారు. రైల్వే ఉద్యోగ సంఘాలు ఉద్యోగుల భద్రత కోసం ఉద్యమించాలని రైల్వే కాంట్రాక్టు వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ డిమాండ్ చేసింది.

ప్రజాశక్తిపై స్పందన ఫోన్ : 9490099006

ప్రజల పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. ప్రజాశక్తిలో మీకు నచ్చిన నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మరింత పదును పెట్టుకోవడానికి వీలవుతుంది.

94900 99006 ఫోన్ నెంబర్‌కు ఆదివారం మినహా ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి సాయింత్రం 6 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగపడుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే..

స్పందన, ప్రజాశక్తి తెలుగు డైలీ, ప్రజాశక్తి భవనం-అమరరెడ్డి కాలనీ, అరవింద హైస్కూల్ దగ్గర, తాడేపల్లి, గుంటూరు జిల్లా - 522 501కు కానీ **editorprajasakthi@gmail.com**కు పంపవచ్చు.

ఎన్‌సిపి నేత దారుణ హత్య

(మొదటిపేజీ తరువాయి)

విజయ్ వడేట్టివార్ డిమాండ్ చేశారు. ముంబయి నగరం మరోసారి అండర్ వరల్డ్ గుప్పిట్లోకి వెళుతోందని ఈ ఘటన రుజువు చేస్తోందని కాంగ్రెస్ నేత తారిక్ అన్వర్ ఆందోళన వ్యక్తం చేశారు. భద్రత ఉన్నప్పటికీ సిద్ధిఖీని కాల్చి చంపారని, అలంటప్పుడు సామాన్యుల గతేమిటని కాంగ్రెస్‌కే చెందిన మరో నేత రషీద్ అల్వీ ప్రశ్నించారు. రాజకీయ నాయకత్వం కారణంగా మహారాష్ట్ర అధికారులు గతంలో ఎన్నడూ లేని విధంగా నైతిక స్థైర్యాన్ని కోల్పోయారని ఎన్సీపీ అధినేత శరద్ పవార్ అన్నారు. ముంబయికి ఇద్దరు పోలీస్ కమిషనర్లు ఉన్నప్పటికీ నగరం సురక్షితంగా లేదని శివసేన (ఉద్ధవ్) అధినేత ఉద్ధవ్ థాక్రే మండిపడ్డారు. ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి రాజీనామా చేయాలని వంచిత్ బహుజన్ అఘాడీ (విబిఎ) అధ్యక్షుడు ప్రకాష్ అంబేద్కర్ డిమాండ్ చేశారు. సిద్ధిఖీ హత్య వెనుక పెద్ద కుట్ర జరిగిందని సమాజ్‌వాదీ పార్టీ ప్రతినిధి ఫక్రుల్ హసన్ చంద్ అభిప్రాయపడ్డారు. ఈ ఘటనతో మహారాష్ట్ర ప్రజలే కాక దేశం యావత్తూ భయభ్రాంతులకు గురవుతోందని ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ అన్నారు.

ఎవరీ సిద్ధిఖీ ?

ఈ సంవత్సరం ప్రారంభంలో కాంగ్రెస్‌కు రాజీనామా చేసిన సిద్ధిఖీ ఇటీవలే అజిత్ పవార్ నేతృత్వంలోని ఎన్‌సిపిలో చేరారు. శాసనసభలో బాంద్రా వెస్ట్ స్థానానికి ఆయన మూడుసార్లు ప్రాతినిధ్యం వహించారు. 2014 ఎన్నికలలో బిజెపి చేతిలో ఓటమి చవిచూశారు. 1992-97 మధ్యకాలంలో ఆయన రెండుసార్లు మున్సిపల్ కార్పొరేటర్‌గా కూడా పనిచేశారు. 2000వ సంవత్సరం ప్రారంభంలో కాంగ్రెస్-ఎన్సీపీ ప్రభుత్వంలో సహాయ మంత్రిగా వ్యవహరించారు. సిద్ధిఖీ రాజకీయ నాయకుడే కాదు. ప్రైవేటు పార్టీలు నిర్వహించడంలోనూ ఆయనకు పేరుంది. బాలీవుడ్ నటులు సల్మాన్ ఖాన్, షారూఖ్ ఖాన్ మధ్య తలెత్తిన వివాదాన్ని ఆయనే పరిష్కరించారు. వారి మధ్య సంధి కుదిర్చారు.

వక్ఫ్ చట్ట సవరణలను తిరస్కరించండి

ముఖ్యమంత్రికి సిపిఎం లేఖ

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

కేంద్రప్రభుత్వం వక్ఫ్ చట్టానికి ప్రతిపాదించిన రాజ్యాంగ వ్యతిరేక సవరణలను తిరస్కరించి వాటి ఆస్తులను రక్షించాలని సిపిఎం రాష్ట్రకమిటీ కోరింది. ఈ మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ఆ పార్టీ రాష్ట్రకార్యదర్శి వి శ్రీనివాసరావు ఆదివారం నాడు లేఖ రాశారు. దేశంలో మైనార్టీ తరగతుల ప్రజలు తమ విశ్వాసాలను, భాషా, లిపి, సంస్కృతిని కాపాడుకునేందుకు భారత రాజ్యాంగం ప్రత్యేకంగా రాయితీలను కల్పించిందని లేఖలో పేర్కొన్నారు. ముస్లిం ప్రజల్లో సంపన్నులు తమ సంపదలో కొంత భాగాన్ని వక్ఫ్ పేరిట అంకితం చేస్తారని తెలిపారు. ముస్లింలకు ధార్మిక, విద్యాభివృద్ధి తదితర ప్రయోజనాలను అందించడానికి స్వాతంత్ర్యం కంటే పూర్వం నుంచి ఈ ఆస్తులను వక్ఫ్ చేయడం జరుగుతోందని తెలిపారు. వక్ఫ్‌గా నమోదు కాబడిన ఆస్తుల అభివృద్ధి నిర్వహణ కోసం ప్రభుత్వ ఆధ్వర్యంలో ముస్లిం ప్రజల భాగస్వామ్యంతో బోర్డును ఏర్పాటు చేసి నిర్వహించడమనేది చట్టపరంగా ఇంత వరకు జరుగుతూ వచ్చిందని పేర్కొన్నారు. 'బ్రిటీష్ హయాంలో వక్ఫ్ ఆస్తుల నిర్వహణను ముస్లిం పెద్దలు ప్రత్యేకంగాచూశారు. స్వాతంత్ర్యానంతరం 1954లో ఒక సమగ్రమైన చట్టాన్ని(వక్ఫ్ చట్టం)రూపొందించారు. దాని స్థానంలో 1995లో వక్ఫ్ ఆస్తులకు మరింత రక్షణ కల్పించే లక్ష్యంగా మరో చట్టం చేశారు.' అని లేఖలో శ్రీనివాసరావు వివరించారు.

భక్షణ కోసమే సవరణలు...

ఈ చట్టానికి 119 సవరణలను ప్రతిపాదిస్తూ కేంద్ర బిజెపి ప్రభుత్వం ఇటీవల పార్లమెంటులో బిల్లును ప్రవేశపెట్టిందని శ్రీనివాసరావు తెలిపారు. 'ఈ సవరణల్లో అత్యధికం వక్ఫ్ ఆస్తుల రక్షణకు కాకుండా వాటి భక్షణకు ఉపయోగపడేలా ఉన్నాయి. ఆస్తుల స్వభావాన్ని పూర్తిగా మార్చివేయడంతో పాటు బోర్డు నిర్వహణను ప్రభుత్వం తన గుప్పెట్లో పెట్టుకోవడానికే ఈ సవరణలు చేసిందనే ఆందోళన ముస్లిం మైనార్టీలలో ఏర్పడింది.' అని పేర్కొన్నారు. ప్రతిపక్షాల ఒత్తిడి ఫలితంగా ఈ బిల్లును జాయింట్ పార్లమెంటరీ కమిటీ(జెపిసి)కి రెఫర్ చేశారని వివరించారు. వివిధ తరగతుల ప్రజల అభిప్రాయాలను సేకరించి ఆ తరువాత తుది నిర్ణయం తీసుకుంటామని జెపిసి తరపున ప్రకటన వచ్చిందని తెలిపారు. సెప్టెంబర్ 28వ తేదీన హైదరాబాద్‌లో జెపిసి చేసిన ప్రజాభిప్రాయ సేకరణను గమనిస్తే తూతూ మంత్రంగా అభ్యంతరాలను స్వీకరించినట్లు అర్థమవుతుందని తెలిపారు. జెపిసిలో అధ్యక్షులు, సభ్యులు సవరణలన్నింటినీ బలపర్చేలా తీర్మానించాలని ఉన్నట్లుగా తెలుస్తున్నదని పేర్కొన్నారు. నవంబర్‌లో జరిగే పార్లమెంటు సమావేశంలో ఈ బిల్లు ఆమోదించాలని భావిస్తున్నట్లుగా వార్తలొస్తున్నాయని తెలిపారు.

హిందూత్వ మతోన్మాదులకే ఉపయోగం...

ఈ సవరణల ద్వారా వక్ఫ్ బై యూజర్ అన్న భావనను తొలగిస్తూ రిజిష్టర్ కాబడిన ఆస్తులను మాత్రమే వక్ఫ్ ఆస్తులుగా పరిగణిస్తామని ప్రతిపాదిస్తున్నారని, దీనివల్ల అనుభవం ద్వారా అనేక తరాలుగా ముస్లింలవిగా పరిగణింపబడుతున్న ఖబరస్తాన్‌లు, మసీదులు, దర్గాలన్నీ వివాదంలోకి వస్తాయన్న ఆందోళనను శ్రీనివాసరావు వ్యక్తం చేశారు. అనేక తరాల ఈ ఆస్తులకు డాక్యుమెంట్లు ఎవరి వద్ద ఉండవన్న విషయాన్ని గుర్తు చేశారు. దీనిని ఉపయోగించుకుని హిందూత్వ మతోన్మాద శక్తులు వివాదాలు సృష్టించేందుకు ఈ బిల్లు ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఒక్క బాబ్రీ మసీదు వివాదంతోనే దేశం తీవ్రంగా నష్టపోయిందని, ఇప్పుడు ప్రతి రాష్ట్రంలో వందల బాబ్రీ మసీదు వంటి వివాదాలు సృష్టించడానికి ఈ సవరణలు ఉపయోగపడతాయని ఆందోళన వ్యక్తం చేశారు. మత విద్వేశాలు పెంచడం, ప్రజల్ని విభజించడం లక్ష్యంగా ఈ సవరణలున్నాయని తాము భావిస్తున్నామని తెలిపారు.

కలెక్టర్లకు అధికారాలు

ప్రస్తుత ప్రతిపాదిత సవరణలు వక్ఫ్ సంస్థలు చేస్తున్న సామాజిక కార్యక్రమాలన్నింటిపై ఆంక్షలు విధిస్తాయని లేఖలో పేర్కొన్నారు. ఈ సవరణలు అమల్లోకి వస్తే అనేక వందల ఏళ్లుగా ఉన్న వక్ఫ్ ఆస్తులు కూడా మరలా ప్రభుత్వం పరిశీలనకు వస్తాయని తెలిపారు. ఈ ఆస్తులకు సంబంధించిన ఏ వివాదమైనా కలెక్టర్ నిర్ణయమే తుది నిర్ణయంగా ప్రతిపాదిత సవరణలు చెబుతున్నాయని పేర్కొన్నారు. వక్ఫ్ సర్వే కమిషనర్ వ్యవస్థను, వక్ఫ్ ట్రిబ్యునల్స్‌ను అధిగమించే అధికారం కలెక్టర్లకు ఇవ్వబడుతుందని తెలిపారు. న్యాయస్థానం ద్వారానే వివాదాలు పరిష్కారం కావాలని, అయితే ప్రస్తుత సవరణలు ఆస్తులను కొల్లగొట్టడానికే తోడ్పడతాయని వివరించారు. వక్ఫ్ బోర్డుల ఏర్పాటులో, నిర్వహణలో కూడా రాజకీయ జోక్యానికి పూర్తిగా అవకాశం కల్పించి బోర్డులలో ముస్లిమేతరులు సభ్యులుగా ఉండాలని, అధికారులను కూడా ముస్లిమేతరులను నియమించేలా సవరణ చేయబోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సవరణలు వక్ఫ్ ఆస్తుల నిర్వహణకు ఆటంకం కల్గించే పద్ధతిలో ఉన్నాయని తెలిపారు.

నిరాకరించి...కేంద్రంపై ఒత్తిడి తెండి

దేశవ్యాపితంగా ముస్లిం ప్రజానీకం, సంస్థలు, లౌకికవాదులు, ఈ సవరణలను వ్యతిరేకిస్తున్నారని శ్రీనివాసరావు వివరించారు. ఒక సెక్యులర్ పార్టీ నాయకుడిగా ఒక మతానికి చెందిన ప్రజలకు వ్యతిరేకంగా ఉద్దేశపూర్వకంగా తలపెట్టిన ఈ సవరణలను నిరాకరించాలని ముఖ్యమంత్రిని కోరారు. ఈ బిల్లును ఉపసంహరించుకునేలా కేంద్రంపై ఒత్తిడి చేయాలని కోరారు. ఆందోళనతో ఉన్న ముస్లిం ప్రజానీకానికి ఈ దిశలో చంద్రబాబు చర్య తీసుకుంటే ఎంతో ఉపశమనం కల్గిస్తుందని తెలిపారు. అందుకు పూనుకోవాలని బాబునుకోరారు.

అల్పపీడనం నేపథ్యంలో అప్రమత్తం

- 14 నుంచి 16 వరకు భారీ వర్షాలు
- ముప్పు వాటిల్లకుండా ముందస్తు చర్యలు
- అధికారులకు హోంమంత్రి అనిత ఆదేశం

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

బంగాళాఖాతంలో అల్పపీడనం ప్రభావంతో ఈ నెల 14, 15, 16 తేదీల్లో విస్తారంగా వర్షాలుంటాయని వాతావరణశాఖ హెచ్చరికల నేపథ్యంలో పోలీస్, విపత్తుల నిర్వహణశాఖ అప్రమత్తంగా ఉండాలని హోంమంత్రి వంగలపూడి అనిత ఆదేశించారు. తుపానుతో ముప్పు వాటిల్లకుండా అన్ని జిల్లాల కలెక్టర్లతో హోంమంత్రి ఆదివారం టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కంట్రోల్ రూమ్, హెల్ప్ లైన్‌లు ఏర్పాటుచేసి అధికార యంత్రాంగం సంసిద్ధంగా ఉండాలన్నారు. దక్షిణ కోస్తా, రాయలసీమ జిల్లాల్లో వర్షాలు కురవనున్న నేపథ్యంలో గండ్లు పడే కాలువలు, గట్లను గుర్తించి పర్యవేక్షించాలని సూచించారు. ఏలూరు, ప్రకాశం, పశ్చిమ గోదావరి, పల్నాడు, శ్రీసత్యసాయి జిల్లాల కలెక్టర్లు కూడా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. వాగులు పొంగే అవకాశమున్న ప్రాంతాల్లో రైతులు, గొర్రెల కాపరులు, మత్స్యకారులు బయటకు వెళ్లకుండా జాగ్రత్త చర్యలు చేపట్టాలన్నారు. రెవెన్యూ, మున్సిపల్, ఇరిగేషన్, ఎస్‌డిఆర్‌ఎఫ్ శాఖలన్నీ సమన్వయంతో ఎప్పటికప్పుడు ప్రాణ, ఆస్తి నష్టాలు కలగకుండా నియంత్రించే చర్యలు చేపట్టేందుకు సంసిద్ధంగా ఉండాలని హోంమంత్రి అనిత పేర్కొన్నారు.

14, 15 తేదీల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు

- విపత్తుల నిర్వహణ సంస్థ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ఆగ్నేయ బంగాళాఖాతానికి ఆనుకుని ఉన్న హిందూ మహా సముద్రం మీదుగా ఆవర్తనం ఏర్పడిందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ పేర్కొంది. ఈ మేరకు ఆదివారం ఆ సంస్థ ఎమ్‌డి రోణంకి కూర్మనాథ్ ఒక ప్రకటన విడుదల చేశారు. రానున్న 48 గంటల్లో బలపడి పశ్చిమ వాయువ్య దిశగా ఉత్తర తమిళనాడు, పుదుచ్చేరి, దక్షిణ కోస్తా తీరాల వైపు కదిలే అవకాశం ఉందని తెలిపారు. మత్స్యకారులు వేటకు వెళ్లరాదని, బుధ, గురువారాల్లో అక్కడక్కడ భారీ నుంచి అతి భారీ వర్షాలు పడే అవకాశం ఉందన్నారు. ఈ నెల 14, 15 తేదీల్లో బాపట్ల, ప్రకాశం, నెల్లూరు, కర్నూలు, నంద్యాల జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు పడే అవకాశం ఉందన్నారు. నెల్లూరు, వైఎస్ఆర్, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి, విశాఖ, అనకాపల్లి, అంబేద్కర్ కోనసీమ జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలకు అవకాశం ఉందన్నారు. పశ్చిమగోదావరి, కృష్ణా, పల్నాడు జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడే అవకాశం ఉందన్నారు. భారీ వర్షాలకు వాగులు, కాలువలు పొంగి పొర్లే అవకాశం ఉందన్నారు. పాత బిల్డింగ్స్ వదిలి ప్రజలు సురక్షిత భవనాల్లో ఉండాలన్నారు. పొలాల్లో పనిచేసే రైతులు, కూలీలు, పశువులు, గొర్రెల కాపరులు చెట్ల కింద, పోల్స్, టవర్స్ కింద బహిరంగ ప్రదేశాల్లో ఉండరాదని సూచించారు.

ఉచిత ఇసుక ఎక్కడ?

- ప్రభుత్వాన్ని ప్రశ్నించిన వైసిపి అధినేత జగన్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో ఎక్కడైనా ఉచితంగా ఇసుక లభిస్తోందా? లభిస్తే ఎక్కడో చెప్పగలరా? అని ముఖ్యమంత్రి చంద్రబాబును ఉద్దేశించి వైసిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రశ్నించారు. తమ ప్రభుత్వంలో రాష్ట్ర ఖజానాకు కనీసం డబ్బులైనా వచ్చేవని, ఇప్పుడు అదికూడా లేదని ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు ఆదివారం సామాజిక మాధ్యమాల్లో పోస్టు చేశారు. ఇసుక కొందామంటేనే తమ ప్రభుత్వంలో కంటే ధర రెండింతలు పెరిగిందన్నారు. ఎన్నికల్లో ఉచితంగా ఇసుకను ఇస్తామంటూ ఊరూరా డప్పువేసిన విషయాన్ని మరిచిపోయారా? ఇది ప్రజలను పచ్చిగా మోసం చేయడం కాదా? అని చంద్రబాబును ఆయన ప్రశ్నించారు. అధికార దుర్వినియోగంతో ఇసుక చుట్టూ ఒక మాఫియాను ఏర్పాటు చేయలేదా? భరించలేని రేట్లతో ప్రజలు అష్టకష్టాలు పడుతున్నారా? లేదా? అని నిలదీశారు.

ఎన్నికల ఫలితాలు వచ్చిన తొలిక్షణంలోనే టిడిపి, కూటమి పార్టీలకు చెందిన నేతల చూపులు ఇసుక నిల్వలపై పడ్డాయన్నది నిజం కాదా అని పేర్కొన్నారు. అధికారంలోకి వచ్చిన నాలుగు నెలలైనా ఇప్పటికీ స్పష్టమైన ఇసుక విధానం లేదని విమర్శించారు. పాలసీని ప్రకటించకుండా దొంగచాటుగా టెండర్లు పిలవడం నిజం కాదా? అని చంద్రబాబును ప్రశ్నించారు.

ఎపిపిఎస్‌సి ఛైర్మన్‌ను నియమించాలి

- పెండింగ్ నియామకాలు చేపట్టాలి
- డివైఎఫ్‌ఐ

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (ఎపిపిఎస్‌సి)కు ఛైర్మన్‌ను వెంటనే నియమించాలని డివైఎఫ్‌ఐ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. పెండింగ్‌లో ఉన్న నియామకాలు చేపట్టాలని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు వై రాము, జి రామన్న ఆదివారం ఒక ప్రకటనలో కోరారు. ఎపిపిఎస్‌సి ఛైర్మన్ రాజీనామా చేసి మూడు నెలలు పూర్తయిందని తెలిపారు. గవర్నరు, రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకుని ఛైర్మన్‌ను నియమించడం గానీ, ఎపిపిఎస్‌సి సభ్యులలో సీనియర్‌కు ఆ బాధ్యత అప్పగించి పెండింగ్‌లో ఉన్న నోటిఫికేషన్లు పూర్తిచేయాలని సూచించారు. ఇప్పటికే గ్రూప్-1లో 89, గ్రూప్-2లో 897, డివైయివో 38 పోస్టులకు ప్రిలిమ్స్ పరీక్షలు రాసి 1.14 లక్షల మంది అభ్యర్థులు మెయిన్స్ పరీక్షల కోసం ఎదురుచూస్తున్నారని తెలిపారు. ఛైర్మన్‌ను నియమించి మెయిన్స్ పరీక్ష షెడ్యూల్ విడుదల చేయాలని కోరారు.

290 డిగ్రీ లెక్చరర్, 47 జూనియర్ లెక్చరర్, 99 పాలిటెక్నిక్, టిటిడిలో 49 డిగ్రీ లెక్చరర్ పోస్టుల భర్తీ కోసం నోటిఫికేషన్ విడుదల చేశారని తెలిపారు. ప్రతి అభ్యర్థి రూ.250 ఫీజు కూడా చెల్లించారని పేర్కొన్నారు. వీటితో పాటు మరో 16 నోటిఫికేషన్లకు ఆర్థికశాఖ అనుమతి ఇచ్చిందని తెలిపారు. ఎపిపిఎస్‌సి ఏ పరీక్ష ఎప్పుడు నిర్వహిస్తుందో తెలియక అభ్యర్థులు అయోమయంలో ఉన్నారని పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం లాగా జాబ్ క్యాలెండర్ ప్రకటించి నెలలు వారీగా పరీక్షలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. నోటిఫికేషన్ ఇచ్చే ముందే జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రతిసారీ కోర్టును ఆశ్రయించే పరిస్థితి నుంచి దూరం చేసేలా నిజాయతీతో ప్రభుత్వం నోటిఫికేషన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

రాష్ట్ర పండగగా వాల్మీకి జయంతి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

వాల్మీకి జయంతిని రాష్ట్ర పండగగా నిర్వహించాలని ప్రభుత్వం ఉత్తర్వులు విడుదల చేసింది. ఈ నెల 17న వాల్మీకి జయంతి సందర్భంగా అన్ని జిల్లాల్లోనూ జయంత్యుత్సవాలు నిర్వహించాలని పేర్కొంది. అదేరోజు అనంతపురంలో రాష్ట్రస్థాయి జయంతి కార్యక్రమం జరగనుంది.

ఈ కార్యక్రమానికి ప్రభుత్వం తరపున ప్రతినిధిగా బిసి, ఇడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత, జౌళిశాఖ మంత్రి ఎస్ సవిత హాజరుకానున్నారు.

మరో హామీ నెరవేర్చాం : మంత్రి లోకేష్

యువగళం పాదయాత్రలో ఇచ్చిన మరో హామీని సిఎం చంద్రబాబు నేతృత్వంలోని ప్రభుత్వం నెరవేర్చిందని విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్‌శాఖల మంత్రి నారా లోకేష్ తెలిపారు. వాల్మీకి జయంతిని రాష్ట్ర పండగగా నిర్వహించాలని బోయ, వాల్మీకి సోదరులు పాదయాత్రలో తనను కలిసి విన్నవించారని ఆదివారం ఒక ప్రకటనలో వెల్లడించారు. వారి సెంటిమెంటును గౌరవిస్తూ నిర్ణయం తీసుకున్నామని పేర్కొన్నారు.

నేడు మద్యం షాపులకు లాటరీ

- ఉదయం 8 నుంచి ప్రారంభం
- కేంద్రాల వద్ద గట్టి బందోబస్తు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

మద్యం షాపులకు దరఖాస్తుల ప్రక్రియ పూర్తికావడంతో అందరి దృష్టి లాటరీ తీయడంపైనే ఉంది. జిల్లాలో ఎంపిక చేసిన ప్రత్యేక కేంద్రంలో జిల్లా ఉన్నతాధికారుల సమక్షంలో సోమవారం లాటరీ నిర్వహించనున్నారు. ఈ కేంద్రాల వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ఉండేందుకు పోలీసుశాఖ గట్టి బందోబస్తు చర్యలు తీసుకుంది. తమ అదృష్టాన్ని పరీక్షించుకునేందుకు దరఖాస్తుదారులు ఎంతో ఆతృతతో ఎదురుచూస్తున్నారు. లాటరీ ప్రక్రియ సోమవారం ఉదయం 8 గంటల నుంచి ప్రారంభమవుతుంది. దరఖాస్తుదారులు ఉదయం 7 గంటలకే ఈ కేంద్రానికి చేసుకోవాల్సి ఉంది. లాటరీ ప్రక్రియ పూర్తయిన అనంతరం ఎంపికైన వారి వివరాలను అధికారులు వెల్లడిస్తారు. మరోవైపు మద్యం దుకాణాలకు ఆయా ప్రాంతాల్లో జనాభాను బట్టీ లైసెన్స్ ఫీజు రూ.50, 55, 65, 85 లక్షలుగా నాలుగు శ్లాబులను ఏర్పాటు చేశారు. ఎంపికైన అభ్యర్థులు లైసెన్స్ ఫీజు 6 వాయిదాల్లో చెల్లించేందుకు అవకాశం కల్పించారు. మొదటి వాయిదాను 24 గంటల వ్యవధిలో చెల్లించాల్సి ఉంటుంది. లైసెన్స్ ఫీజు రెండో ఏడాది 10 శాతం అదనంగా చెల్లించాల్సి ఉంటుంది. ఈ ప్రక్రియను 15వ తేదీ పూర్తి చేసి షాపులను లాటరీలో ఎంపికైన వారికి అప్పగిస్తారు. 16వ తేదీ నుంచి ప్రైవేటు మద్యం షాపులు అమ్మకాలను ప్రారంభించనున్నాయి. నూతన పాలసీలో భాగంగా గతంలో లభించని అన్ని బ్రాండ్ల మద్యం కూడా షాపుల్లో అందుబాటులో ఉంటుంది. తక్కువ రకం మద్యం క్వార్టర్ బాటిల్ రూ.99లకే విక్రయాలు చేపట్టనున్నారు. అన్ని బ్రాండ్లపై వ్యాపారులకు 20 శాతం మార్జిన్ కల్పించారు. నూతన విధానంలో పన్నులను 10 నుంచి 6 రకాలకు ప్రభుత్వం తగ్గించింది. వీటిలో ఎక్సైజ్ డ్యూటీ, ఆర్‌ఇటి, ఎఆర్‌ఇటి, విఎటి, స్పెషల్ మార్జిన్, రౌండ్ ఆఫ్ ప్రైస్‌లు ఉన్నాయి.

అయితే రాష్ట్ర వ్యాప్తంగా 3,396 మద్యం షాపులకు 89,882 దరఖాస్తులు అందినట్లు అధికారులు తుది వివరాల్లో వెల్లడించారు. డిపాజిట్ రూపంలో ప్రభుత్వానికి 1,797.64 కోట్ల ఆదాయం లభించినట్లు పేర్కొన్నారు. ఈసారి ఆన్‌లైన్‌లో విదేశాల నుంచి కూడా దరఖాస్తులు అందాయి. అందిన దరఖాస్తులను శని, ఆదివారాల్లో ఎక్సైజ్ అధికారులు పరిశీలన పూర్తి చేశారు. లాటరీ కేంద్రాల్లో ఏర్పాట్లు చేశారు.

దీక్షల్లో కూర్చున్న సిఐటియు, ప్రజా సంఘాల నాయకులు

స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణను రాష్ట్ర ప్రభుత్వం అడ్డుకోవాలి

ప్రజాశక్తి - కలెక్టరేట్ (విశాఖపట్నం)

వైజాగ్ స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణను అడ్డుకోవాల్సిన బాధ్యత టిడిపి, జనసేన కూటమి ప్రభుత్వంపై ఉందని సిఐటియు అక్కయ్యపాలెం జోన్ కార్యదర్శి ఎన్ ప్రకాశరావు అన్నారు. స్టీల్‌ప్లాంట్, ఇతర ప్రభుత్వ రంగ సంస్థల ప్రయివేటీకరణను వ్యతిరేకిస్తూ జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద విశాఖ అఖిలపక్ష కార్మిక, ప్రజా సంఘాల జెఎసి ఆధ్వర్యాన చేపట్టిన రిలే దీక్షలు ఆదివారానికి 1295వ రోజుకు చేరాయి. దీక్షల్లో సిఐటియు అక్కయ్యపాలెం జోన్ నాయకులు, కార్యకర్తలు కూర్చున్నారు. వారినుద్దేశించి ఆయన మాట్లాడుతూ స్టీల్‌ప్లాంట్‌కు కొన్ని నిధులు తెచ్చామని, ప్లాంట్ మునుపటిలా నడవడానికి కృషి చేస్తున్నామని కూటమి నాయకులు కొందరు ప్రకటనలు చేస్తుండగా, ముఖ్యమంత్రి చంద్రబాబు అందుకు భిన్నంగా మాట్లాడుతున్నారని తెలిపారు. స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణ కాదని కేంద్ర ప్రభుత్వంతో, ముఖ్యంగా ప్రధాని మోడీతో స్పష్టమైన ప్రకటన చేయించాలని డిమాండ్ చేశారు. కర్మాగారానికి సొంత గనులు, వర్కింగ్ కేపిటల్ కేటాయించాలన్నారు. కార్యక్రమంలో సంఘం నాయకులు జి అప్పలరాజు, లక్ష్మీపతి, యుఎస్ఎన్ రాజు, పౌర హక్కుల సంఘం జిల్లా అధ్యక్షులు టి శ్రీరామమూర్తి, ప్రజా సంఘాల నాయకులు పైడిరాజు, పడాల రమణ పాల్గొన్నారు.

చంద్రబాబుకు చెక్కును అందజేస్తున్న చిరంజీవి

ప్రజలను ఆదుకోవడం మన బాధ్యత

- ముఖ్యమంత్రి చంద్రబాబుతో చిరంజీవి భేటీ
- సిఎం సహాయనిధికి రూ.1 కోటి చెక్కు అందజేత

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ప్రకృతి విపత్తులు వచ్చినప్పుడు ప్రజలకు సాయం చేయడం మన బాధ్యత అని కేంద్ర మాజీ మంత్రి, మెగస్టార్ చిరంజీవి అన్నారు. ఇటీవల వరదల కారణంగా సర్వం కోల్పోయిన బాధితులను ఆదుకోవడానికి తాను, తన తనయుడు, ప్రముఖ నటుడు రామ్ చరణ్ ప్రకటించిన చెరో రూ.50 లక్షలకు సంబంధించిన చెక్‌లను ఆయన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు అందజేశారు. ఈ మేరకు హైదరాబాద్‌లోని నివాసంలో చంద్రబాబుతో చిరంజీవి సమావేశమ య్యారు. ఈ వివరాలను చంద్రబాబు సామాజిక మాధ్యమాల్లో పోస్టు చేసి చిరంజీవికి, రామ్‌చరణ్‌కు ధన్యవాదాలు తెలియజేశారు. మానవ సేవలో చిరంజీవి ఎల్లప్పుడూ ముందుంటారని, వరదల వల్ల నష్టపోయిన జీవితాలను పునర్నిర్మించడంలో వారి సహకారం ముఖ్యమైన పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. దీనిపై చిరంజీవి స్పందిస్తూ తమపై చంద్రబాబు చూపించిన ఆదరణలకు ధన్యవాదాలు తెలిపారు. ప్రజలకు విపత్తులు ఎదురైనప్పుడు సాయం అందించడం మన కర్తవ్యమని పేర్కొన్నారు. వరదల సమయంలో చంద్రబాబు చేపట్టిన సహాయక చర్యలు ఆదర్శప్రాయమని కొనియాడారు.

నవంబర్ 1నుంచి 7 వరకు 'ప్రజాహోరు'

(మొదటిపేజీ తరువాయి)

చెప్పాలని డిమాండ్ చేశారు.

వరద సాయం అస్తవ్యస్తంగా ఉందని, అన్నింటినీ సరిదిద్ది నష్టపోయిన బాధితులకు పూర్తిస్థాయిలో న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికీ పెద్ద సంఖ్యలో బాధితులకు సహాయం అందలేదని చెప్పారు. కౌలు రైతులకు తీరని అన్యాయం జరిగిందన్నారు. వెంటనే సమగ్ర సర్వే చేసి అందరికీ సహాయం అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. కేంద్రం నుండి ఇంతవరకు ఎలాంటి సహాయం అందకపోవడం దుర్మార్గమని అన్నారు. చేయని కేంద్ర సహాయాన్ని భూతద్దంలో చూపెట్టి ముఖ్యమంత్రి చంద్రబాబు మభ్యపెట్టడం అన్యాయమన్నారు. రాష్ట్రం పట్ల కేంద్ర ప్రభుత్వ వివక్షపూరిత వైఖరిని ఖండించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

ట్రూ అప్ రద్దు చేయాలి: బాబూరావు

విద్యుత్ వినియోగదారులపై ఇంధన సర్దుబాటు, ట్రూఅప్ ఛార్జీలను రద్దు చేయాలని సిహెచ్ బాబూరావు డిమాండ్ చేశారు. వైసిపి ప్రభుత్వం విద్యుత్ చార్జీలను భారీగా పెంచిందని బాదుడే బాదుడు పేరుతో ప్రతిపక్షంలో ఉండగా టిడిపి విమర్శించిందని చెప్పారు. వైఎస్ జగన్ బాదుడు పోయి ఇప్పుడు కూటమి ఉమ్మడిగా బాదుడు మొదలు పెట్టిందని విమర్శించారు. ట్రూఅప్, సర్దుబాటు పేరుతో రూ.20వేల కోట్ల భారాన్ని ప్రజలపై వేయడాన్ని సిపిఎం తీవ్రంగా వ్యతిరేకిస్తోందని చెప్పారు. ఎప్పుడో వాడిన విద్యుత్‌కు అప్పుడే బిల్లులు చెల్లించినా, ఇప్పుడు మళ్లీ కట్టాల్సిందేనన్న ట్రూ అప్ ఛార్జీల పద్ధతిని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వ హయంలో మోపిన ఈ ట్రూ అప్ ఛార్జీలను ఉపసంహరించుకుంటూ రెగ్యులేటరీ కమిషన్‌కు తెలియచేయాలని కోరారు. ఈ నెల 18వ తేదిన జరిగే బహిరంగ విచారణలో ప్రజల తరపున తమ అభిప్రాయాలు తెలియజేయడంతో పాటు రాష్ట్రవ్యాప్తంగా విద్యుత్ కార్యాలయాల వద్ద అదే రోజు ధర్నాలు నిర్వహించాలని కోరారు.

ఐరాస చీఫ్‌పై నిషేధం ఆందోళనకరం

(మొదటిపేజీ తరువాయి)

వంటివి ఉన్నాయి, "అని లేఖ పేర్కొంది. గుటెర్రెస్‌కు "పూర్తి మద్దతును, విశ్వాసాన్ని" పునరుద్ఘాటించింది. "శాంతికి, భద్రతకు, అంతర్జాతీయ మానవతా చట్టాలకు గౌరవం ఇవ్వడంతో పాటు అంతర్జాతీయ చట్టానికి అనుగుణంగా, పశ్చిమాసియా పరిస్థితికి సంబంధించి సంబంధిత ఐక్యరాజ్యసమితి తీర్మానాల అమలు చేయాలన్న ఆయన నిబద్ధతపై మాకు నమ్మకం ఉంది" అని ఆ లేఖ పేర్కొంది. శుక్రవారం విడుదల చేసిన సంతకాల తుది జాబితాలో 104 దేశాలు, మరో 55 మంది సభ్యుల ఆఫ్రికన్ యూనియన్ ఉన్నాయి. అమెరికా, బ్రిటన్, జపాన్, దక్షిణ కొరియా ఈ లేఖపై సంతకం చేయనప్పటికీ.. ఫ్రాన్స్, రష్యా, చైనా, స్లొవేకియా, స్విట్జర్లాండ్‌తోసహా పలు దేశాలు సంతకం చేశాయి. అలీన విధానానికి తూట్లు పొడుస్తూ, స్వాతంత్ర్యోద్యమ కాలం నుంచి పాలస్తీనాకు మద్దతుగా ఉన్న భారతదేశ విధానానికి మోడీ ప్రభుత్వం చరమగీతం పాడింది. పాలస్తీనా సమస్యపై ఇప్పటికే నాలుగు ప్రధాన తీర్మానాలకు మనదేశం దూరంగా ఉంది. తాజా లేఖపై సంతకం చేయకపోవడం అమెరికా జూనియర్ భాగస్వామిగా, ఇజ్రాయిల్ హింసకు వంత పాడటమే!

భారతదేశం ఎందుకు సంతకం చేయలేదని అడిగినప్పుడు విదేశాంగ మంత్రిత్వశాఖ (ఎంఇఎ) దాటవేసింది.

అధికారిక వర్గాలు ఇజ్రాయెల్ చర్యపై భారతదేశం యొక్క మునుపటి ప్రతిస్పందనను ప్రస్తావించాయి. ఈ నెల 4న మీడియా సమావేశంలో ఎంఇఎ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ మాట్లాడుతూ, 'ఆంటోనియో గుటెర్రెస్ మనకు ఐక్యరాజ్యసమితి సెక్రటరీ జనరల్. దాని గురించి మరొకరు చెప్పేది, మూడవ వ్యక్తి చెప్పేది మన దృక్పథం లేదా వ్యాఖ్యానించవలసిన విషయం కాదు.' అని వ్యాఖ్యానించారు.

63 సంవత్సరాల క్రితం ఐక్యరాజ్యసమితి ఉన్నతాధికారిపై చివరిసారిగా ఇలాంటి చర్య నాటి సోవియట్ యూనియన్ తీసుకుంది. 1961లో, సోవియట్ యూనియన్ ఒక లేఖలో "(డాగ్) హమ్మర్స్‌క్జోల్డ్‌తో ఎటువంటి సంబంధాలను కొనసాగించదు. అతన్ని ఐక్యరాజ్యసమితి అధికారిగా గుర్తించదు" అని పేర్కొంది. యుఎస్ఎస్ఆర్ ఆయనను పర్సన నాన్ గ్రాటాగా ప్రకటించలేదు. తాజాగా ఇజ్రాయిల్ చేపట్టింది చట్టపరమైన చర్య.

మేడిశెట్టి వీరబ్రహ్మం

నరాల వేదమూర్తి

గోదావరిలో ఇద్దరు గల్లంతు

ప్రజాశక్తి-రామచంద్రపురం

అంబేద్కర్ కోనసీమ జిల్లాలో విషాదం చోటు చేసుకుంది. దుర్గాదేవి విగ్రహం నిమజ్జనం సందర్భంగా గోదావరిలో ఇద్దరు యువకులు గల్లంతయ్యారు. ఈ సంఘటన కె.గంగవరం మండలం కోటిపల్లి వద్ద ఆదివారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. కె.గంగవరం మండలం రాజవరపు గ్రామానికి చెందిన మేడిశెట్టి వీర బ్రహ్మం, నరాల వేదమూర్తితో పాటు మరికొందరు కోటిపల్లి వద్ద గోదావరిలో దుర్గాదేవి విగ్రహాన్ని నిమజ్జనం చేసేందుకు వెళ్లారు. ప్రమాదవశాత్తు వీర బ్రహ్మం, వేదమూర్తి గోదావరిలో మునిగి గల్లంతయ్యారు. సమాచారం అందుకున్న కె.గంగవరం ఎస్ఐ జానీ బాషా తన సిబ్బందితో కలిసి ఘటనా స్థలానికి చేరుకున్నారు. గజ ఈతగాళ్ల సాయంతో గాలింపు చర్యలు చేపట్టారు. బంధువుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

టిడిపి కార్యాలయం, చంద్రబాబు ఇంటిపై దాడి కేసులు సిఐడికి అప్పగింత

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

వైసిపి హయంలో మంగళగిరి టిడిపి కేంద్ర కార్యాలయం, చంద్రబాబు నాయుడు ఇంటిపై దాడి కేసుల విచారణలో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ రెండు కేసుల దర్యాప్తును సిఐడికి అప్పగించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు కేసుల దర్యాప్తును సిఐడికి బదిలీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఆదివారం ఉత్తర్వులు జారీ చేసింది. ఇప్పటి వరకు మంగళగిరి, తాడేపల్లి పోలీసులు ఈ కేసులను విచారిస్తున్నారు. శాంతి భద్రతలకు సంబంధించి విధులు, విఐపిల పర్యటనల్లో నిమగ్నం కావాల్సిన పోలీసులకు ఈ కేసులు శిరోభారంగా మారాయి. దీంతో ఈ కేసుల దర్యాప్తును సిఐడికి అప్పగించింది. కేసుల విచారణకు సంబంధించిన ఫైళ్లను మంగళగిరి డిఎస్‌పి మురళీకృష్ణ సోమవారం గుంటూరులోని సిఐడి అధికారులకు అప్పగించనున్నారు. 2021 అక్టోబరు 19న వైసిపికి చెందిన దేవినేని అవినాష్, లేళ్ల అప్పిరెడ్డి, నందిగం సురేష్ తదితరుల నాయకుల సారథ్యంతో కార్యకర్తలు మూకుమ్మడిగా టిడిపి కార్యాలయంపై దాడికి పాల్పడ్డారు. ఈ కేసులో వైసిపి మాజీ ఎంపి నందిగం సురేష్‌తో సహా పలువురిని ఇప్పటికే పోలీసులు అరెస్టు చేసి విచారణ చేపట్టారు. అలాగే చంద్రబాబు నివాసంపై దాడి కేసులో మాజీ మంత్రి జోగి రమేష్, నందిగం సురేష్ తదితరులపై కేసులు నమోదయ్యాయి. పలు కేసుల్లో నిందితుడుగా ఉన్న సురేష్ ఇప్పటికే అరెస్టై జైలులో ఉన్నారు. వీరి విచారణ సందర్భంగా మంగళగిరిలో తరచూ ఇబ్బందులు ఎదురవుతుండడంతో ఈ కేసుల విచారణ వేగవంతం చేయడానికి ప్రభుత్వం సిఐడికి అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

బకాయిలు సత్వరమే చెల్లించాలి : ఫోర్టో

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రూ.25 కోట్ల బకాయిలు సత్వరమే చెల్లించాలని, డిఎ, ఎరియర్స్, సరెండర్ లీవ్స్ చెల్లింపునకు తగిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి ఫోర్టో (ఫోరమ్ ఆఫ్ రిజిస్టర్ టీచర్ ఆర్గనైజేషన్) విజ్ఞప్తి చేసింది. ఫోర్టో రాష్ట్ర కార్యవర్గ సమావేశం ఆదివారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జరిగింది. ఈ సందర్భంగా ఫోర్టో నూతన కార్యవర్గం ఎన్నికైంది. ఛైర్మన్‌గా కరణం హరికృష్ణ (ఎన్‌టిఎ), సెక్రటరీ జనరల్‌గా అంకాల కొండయ్య (ఎస్‌ఎల్‌పిఎ), గౌరవ అధ్యక్షులుగా టి వెంకటరెడ్డి (ఎపి ఎంటిఎఫ్), ముఖ్య సలహాదారుగా బలివాడ ధనుంజయరావు (పిహెచ్‌హెచ్‌ఎల్‌ఎ), కోశాధికారిగా చల్లగుండ్ల శ్రీనివాసరావు (ఎస్‌జిటిఎఫ్), మీడియా కన్వీనరుగా బోనాల రమేష్ (ఎస్‌సి, ఎస్‌టియుఎస్)తో పాటు పలువురిని కార్యవర్గంలోకి తీసుకున్నారు. ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ శాసనమండలి అనుసంధానకర్తలుగా బలివాడ ధనుంజయరావు, బృందబాన్ డొల్లై, కృష్ణా, గుంటూరు పట్టభద్రుల శాసనమండలి అనుసంధానకర్తగా మాగంటి శ్రీనివాసరావు, ఉభయ గోదావరి జిల్లాల ఉపాధ్యాయ శాసనమండలి అనుసంధానకర్తగా గరికపాటి సురేష్ వ్యవహరించనున్నారు.

పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించాలి

గోపీమూర్తి పరిచయ సభలో వక్తల పిలుపు

ప్రజాశక్తి - భీమవరం (పశ్చిమగోదావరి జిల్లా)

ఉభయగోదావరి జిల్లాల టీచర్స్ ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో పిడిఎఫ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న బొర్రా గోపీమూర్తిని గెలిపించాలని వక్తలు పిలుపునిచ్చారు. పశ్చిమగోదావరి జిల్లా భీమవరంలోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ భవనంలో పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి గోపీమూర్తి పరిచయ కార్యక్రమం యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.సుబ్బారావు అధ్యక్షతన ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సభలో గోపీమూర్తి అభ్యర్థిత్వాన్ని ఎమ్మెల్సీ కెఎస్.లక్ష్మణరావు ప్రతిపాదించగా యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నక్కా వెంకటేశ్వర్లు, కెఎస్ఎస్.ప్రసాద్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెఎస్ఎస్.లక్ష్మణరావు బలపరిచి మద్దతు తెలిపారు. తొలుత డాక్టర్ బిఆర్.అంబేద్కర్, బుద్ధుడు, రోడ్డు ప్రమాదంలో మరణించిన ఎమ్మెల్సీ షేక్ సాబ్జీ చిత్రపటాలకు నేతలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ఇళ్ల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.. శాసన మండలిలో పిడిఎఫ్ ప్రజాపక్షంగా పని చేస్తుందన్నారు. ఉపాధ్యాయ ఉద్యమ నేతగా ఉన్న గోపీమూర్తిని గెలిపించాలని కోరారు. లక్ష్మణరావు మాట్లాడుతూ సమాజం పట్ల బాధ్యత కలిగిన వ్యక్తులను అభ్యర్థులుగా నిలిపి ఘనమైన విజయాలు సొంతం చేసుకున్న చరిత్ర పిడిఎఫ్‌కు ఉందని గుర్తు చేశారు. ఈ క్రమంలోనే గోపీమూర్తిని అభ్యర్థిగా ప్రకటించామని, ఆయన గెలుపునకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వెంకటేశ్వర్లు, ప్రసాద్ మాట్లాడుతూ సమాజం పట్ల బాధ్యత, సమస్యల పట్ల అవగాహన కలిగిన గోపీమూర్తిని శాసనమండలికి పంపించాలని కోరారు. ఎమ్మెల్సీ అభ్యర్థి బి.గోపీమూర్తి మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయులతోపాటు సామాన్య, మధ్యతరగతి ప్రజల సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని తెలిపారు.

ఎమ్మెల్సీ అభ్యర్థిగా గోపీమూర్తిని ప్రకటిస్తున్న ఎమ్మెల్సీ లక్ష్మణరావు

ముగిసిన శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలు

ప్రజాశక్తి - తిరుమల

తిరుమల శ్రీవారి ఆలయంలో తొమ్మిది రోజులపాటు జరిగిన శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలు శనివారం రాత్రి ధ్వజావరోహణంతో ముగిశాయి. రాత్రి 7 గంటలకు బంగారు తిరుచ్చి ఉత్సవం జరిగింది. అనంతరం ధ్వజావరోహణంతో శ్రీవారి బ్రహ్మోత్సవాలు ఘనంగా ముగిశాయి. ఈ కార్యక్రమంలో తిరుమల పెద్దజీయర్‌స్వామి, చిన్నజీయర్‌స్వామి, టిటిడి ఇఒ జె శ్యామలరావు, అదనపు ఇఒ సి.హెచ్ వెంకయ్య చౌదరి, జెఇఒలు గౌతమి, వీరబ్రహ్మం, సివిఎస్ఒ శ్రీధర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

మీడియాతో మాట్లాడుతున్న ఇఒ శ్యామల రావు

బ్రహ్మోత్సవాలు విజయవంతం : ఇఒ జె శ్యామలరావు

శ్రీవారి బ్రహ్మోత్సవాలను విజయవంతంగా నిర్వహించామని, సామాన్య యాత్రికులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా టిటిడిలోని అన్ని విభాగాల సమన్వయంతో సేవలందించామని టిటిడి ఇఒ జె.శ్యామలరావు తెలిపారు. టిటిడి కల్పించిన సౌకర్యాలపై యాత్రికులు సంతృప్తి వ్యక్తం చేశారన్నారు. తిరుమల అన్నమయ్య భవనంలో అదనపు ఇఒ సి.హెచ్ వెంకయ్య చౌదరితో కలిసి ఆయన శనివారం మీడియా సమావేశంలో మాట్లాడారు. బ్రహ్మోత్సవాలు ఈ నెల 4 నుండి 11వ తేదీ వరకు 8 రోజులపాటు జరిగాయని తెలిపారు. బ్రహ్మోత్సవాల విజయవంతం కోసం తన అర్చకులు, అధికారులు, సిబ్బంది, కళాకారులు, శ్రీవారి సేవకులు, ఎన్‌సిసి విద్యార్థులకు అభినందనలు తెలిపారు. బ్రహ్మోత్సవాల నిర్వహణకు అన్ని విధాలా సహకరించిన జిల్లా యంత్రాంగం, పోలీసు, ఆర్‌టిసి, ఇతర ప్రభుత్వ విభాగాలకు ధన్యవాదాలు తెలియజేశారు.

ఘనంగా నారా రోహిత్ నిశ్చితార్థం

హైదరాబాద్ : ప్రముఖ సినీ నటుడు నారా రోహిత్, నటి సిరీ లెల్లల నిశ్చితార్థం ఘనంగా జరిగింది. త్వరలో పెళ్లి పీటలెక్కనున్న ఈ జంట నిశ్చితార్థ వేడుక ఆదివారం ఉదయం హైదరాబాద్‌లో జరిగింది. ఈ వేడుకలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, భువనేశ్వరి దంపతులు, ఇరు కుటుంబాల పెద్దలతో పాటు, అత్యంత సన్నిహితులు హాజరయ్యారు. కాబోయే వధూవరులకు శుభాకాంక్షలు చెప్పారు. నారా రోహిత్..చంద్రబాబు సోదరుడి కుమారుడు. 'బాణం' చిత్రంతో తెలుగు చిత్రసీమలో అడుగుపెట్టారు. 'సోలో', 'సారొచ్చారు', 'ఒక్కడినే', 'ప్రతినిధి', 'రౌడీ ఫెలో', 'అసుర', 'జో అచ్యుతానంద' తదితర చిత్రాల్లో రోహిత్ కథానాయకుడిగా నటించి మెప్పించారు. ఈ ఏడాది విడుదలైన 'ప్రతినిధి 2' చిత్రీకరణ సమయంలోనే నటి సిరితో ఆయనకు పరిచయం ఏర్పడింది. అనంతరం ఇరువురు ఇష్టపడి కుటుంబ పెద్దల అంగీకారంతో వివాహ బంధంలోకి అడుగుపెడుతున్నారు.

రేపటి నుంచి టిడిపి గ్రీవెన్స్ పునరుద్ధరణ

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

టిడిపి కార్యాలయంలో మంగళవారం నుంచి ప్రజావేదిక (గ్రీవెన్స్) కార్యక్రమం పునఃప్రారంభం కానుంది. ఈ నెల 15న మంత్రి కొల్లు రవీంద్ర, టిడిపి నాయకులు గన్ని వీరాంజనేయులు, 16న ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవిరావు, నాయకులు కెఎస్ జవహర్ నిర్వహించనున్నారు. 17న మంత్రి బిసి జనార్ధన్ రెడ్డి, ఎమ్మెల్యే రాజగోపాల్ తాతయ్య, 18న రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ యాదవ్, మంత్రి వంగలపూడి అనిత పాల్గొంటారు. 19న పల్లా శ్రీనివాస్, మంత్రి వాసంశెట్టి సుభాష్, 21న మంత్రి కొలుసు పార్ధసారధి, నాయకులు వైకుంఠం ప్రభాకర్ చౌదరి నిర్వహిస్తారు. 22న మంత్రి ఎస్ సవిత, నాయకులు నెట్టం రఘురాం, 23న మంత్రి కొండపల్లి శ్రీనివాస్, ఎమ్మెల్సీ దువ్వారపు పాల్గొంటారు. 24న మంత్రి టిజి భరత్, ఎపిటిడిసి ఛైర్మన్ నూకసాని బాలాజీ, 25న పల్లా శ్రీనివాస్, మంత్రి గొట్టిపాటి రవికుమార్ నిర్వహిస్తారు. 26న పల్లా శ్రీనివాస్, మంత్రి అనగాని సత్యప్రసాద్, 28న మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి, నాయకులు రెడ్డెప్పగారి శ్రీనివాసరెడ్డి నిర్వహిస్తారు. 29న మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, ఎపిహెచ్‌సి ఛైర్మన్ బత్తుల తాతయ్య, 30న మంత్రి నిమ్మల రామానాయుడు, జాతీయ ఉపాధ్యక్షులు కోట్ల సూర్యప్రకాష్ రెడ్డి పాల్గొంటారు. 31న మంత్రి ఎన్ఎండి ఫరూక్, కంభంపాటి రామ్మోహన్‌రావు నిర్వహిస్తారు.

ఆరోగ్యంపై శ్రద్ధ అవసరం

- ఎలక్ట్రానిక్ వస్తువుల వినియోగం తగ్గించండి
- ఇండియా పోస్ట్ రన్‌లో కేంద్ర మంత్రి పెమ్మసాని

స్పెషల్ పోస్టల్ కవర్‌ను ఆవిష్కరిస్తున్న కేంద్ర మంత్రి పెమ్మసాని

ప్రజాశక్తి గుంటూరు జిల్లా ప్రతినిధి

ఎలక్ట్రానిక్ పరికరాల వినియోగం తగ్గించి ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని కేంద్ర కమ్యూనికేషన్ల శాఖ సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ కోరారు. ఇండియా పోస్ట్ రన్ - 2024 కార్యక్రమాన్ని గుంటూరులోని లాడ్జ్ సెంటర్లో ఆయన ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా 'స్పెషల్ పోస్టల్ కవర్'ను ఆవిష్కరించారు. అనంతరం పోస్టల్ రన్‌లో ప్రథమ, ద్వితీయ, తతీయ స్థానాలను దక్కించుకున్న విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా పెమ్మసాని మాట్లాడుతూ ఫిట్‌నెస్‌పై ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలన్నారు. సమాజంలో పిల్లలు, పెద్దలు అందరూ టివిలు, సెల్‌ఫోన్లకు అతుక్కుపోతున్నారని, రోజులో 4-5 గంటల సమయాన్ని వథా చేసుకుంటున్నారని తెలిపారు. ఇలాంటి పోస్టల్ రన్ కార్యక్రమాలు జరిగినప్పుడైనా అందరిలోనూ స్ఫూర్తి కలగాలన్నారు. జీవితంలో ఎంత బిజీగా ఉన్నా సరే ఆరోగ్యానికి ముఖ్యపాత్ర ఇవ్వాలని తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేలు నసీర్ అహ్మద్, భాష్యం ప్రవీణ్ కుమార్, మున్సిపల్ కమిషనర్ పులి శ్రీనివాసులు, క్రిస్టియన్ మైనార్టీ సెల్ మాజీ ఛైర్మన్ మద్దిరాల మ్యాని పాల్గొన్నారు.

అత్తా, కోడలిపై గ్యాంగ్‌రేప్

- పోలీసుల అదుపులో నలుగురు నిందితులు?

ప్రజాశక్తి:- చిలమత్తూరు

సత్యసాయి జిల్లా చిలమత్తూరు మండలంలో దారుణం చోటు చేసుకుంది. పొట్టకూటికోసం వలస వచ్చిన ఓ కుటుంబంలోని అత్తా,కోడలిపై నలుగురు యువకులు గ్యాంగ్‌రేప్‌కు పాల్పడ్డారు. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల మేరకు.. మండల పరిధిలోని టేకులోడు గ్రామపంచాయతీ నల్లబొమ్మనపల్లి వద్ద నిర్మాణ దశలో ఉన్న పేపర్ మిల్లులో బళ్లారికి చెందిన ఓ కుటుంబం (నలుగురు) వలస వచ్చి ఇక్కడే పనిచేసుకుంటోంది. ఈ నేపథ్యంలో శనివారం తెల్లవారుజామున మూడు గంటల సమయంలో నలుగురు గుర్తు తెలియని వ్యక్తులు రెండు ద్విచక్రవాహనాల్లో అక్కడికి వచ్చారు. ఎవ్వరు మీరు అని ప్రశ్నించిన కుటుంబపెద్దపై దాడి చేశారు. అడ్డుకోబోయిన అతని కుమారుడిపై దాడి చేశారు. ఇరువురుని తాళ్లతో బంధించి అత్త, కోడలిపై ఆ నలుగురు అత్యాచారం చేశారు. అనంతరం గ్రామస్తుల సాయంతో చిలమత్తూరు పోలీసుస్టేషన్‌లో బాధితులు ఫిర్యాదు చేశారు.

సీసీ ఫుటేజ్ ఆధారంగా నిందితులను గుర్తించిన పోలీసులు వారిని అదుపులోకి తీసుకున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఈ నలుగురు హిందూపురానికి చెందిన గంజాయి బ్యాచ్‌గా తెలుస్తోంది. నిందితులు పలు కేసుల్లో అరెస్టు అయినట్లు సమాచారం. నలుగురిలో ముగ్గురు నిందితులు మైనర్లని సమాచారం.

కఠినంగా శిక్షిస్తాం : మంత్రి సవితమ్మ

చికిత్స పొందుతున్న బాధితులను మంత్రి సవితమ్మ, ఎంపి పార్థసారథి ఆదివారం పరామర్శించారు. ప్రభుత్వం అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు. గత ప్రభుత్వం వైఫల్యాల కారణంగానే ఇలాంటి సంఘటనలు చోటు చేసుకుంటున్నాయని మంత్రి విమర్శించారు. ఘటనలో పాల్పడిన నిందితులు ఎంతటి వారైనా చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఫోన్‌లో బాధితులను ఎమ్మెల్యే బాలకృష్ణ పరామర్శించారు. నిందితులపై చర్యలు తీసుకోవాలని ఎస్‌పిని ఆదేశించారు.

వైసిపికి రాపాక రాజీనామా

ప్రజాశక్తి-రాజోలు

రాజోలు మాజీ ఎమ్మెల్యే రాపాక వరప్రసాదరావు వైసిపికి రాజీనామా చేశారు. అంబేద్కర్ కోనసీమ జిల్లా మలికిపురంలో ఆయన ఆదివారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. తాను రాజీనామా చేస్తున్న విషయాన్ని ఇప్పటికే వైసిపి అధిష్టానానికి చెప్పానని తెలిపారు. రానున్న రోజుల్లో తమ అనుచరులతో కలిసి వేరే పార్టీలో చేరతానని ఆయన తెలిపారు.

తేనెటీగలకు చిన్నారి బలి

ప్రజాశక్తి - ముంచింగిపుట్టు (అల్లూరి జిల్లా)

తేనెటీగల దాడిలో చిన్నారి మృతిచెందిన ఘటన అల్లూరి సీతారామరాజు జిల్లా పెదబయలు మండలం జామిగుడ పంచాయతీ కంఠవరం గ్రామంలో ఆదివారం చోటుచేసుకుంది. స్థానికుల తెలిపిన వివరాల మేరకు.. కంఠవరం గ్రామానికి చెందిన అన్నా చెల్లెళ్లు వంతల విశ్వ, వంతల గౌరి (5) ఆదివారం ఉదయం ఇంటికి కొంచెం దూరంలో ఆడుకుంటుండగా ఒక్కసారిగా తేనెటీగలు దాడి చేశాయి. తప్పించుకునే ప్రయత్నంలో ఇంటికి పరుగులు తీసినా దాడి చేశాయి. దీంతో పిల్లల తండ్రి రూడకోట పిహెచ్‌సికి అంబులెన్స్ నిమిత్తం ఫోన్ చేశారు. ప్రస్తుతం అంబులెన్స్‌లో డీజిల్ లేదని, రావడానికి మూడు గంటలు పడుతుందని అంబులెన్స్ డ్రైవర్ చెప్పాడు. దీంతో కుటుంబీకులు ఆటోలో రూడకోట పిహెచ్‌సికి పిల్లలను తరలించారు. అక్కడి నుంచి మెరుగైన చికిత్స కోసం ముంచంగిపుట్టు ఏరియా ఆస్పత్రికి తీసుకెళ్లారు. పరిస్థితి విషమించడంతో గౌరి మృతిచెందారు. విశ్వ ఆరోగ్య పరిస్థితి విషమంగానే ఉంది.

ముగిసిన దసరా ఉత్సవాలు

ప్రజాశక్తి-యంత్రాంగం

ఇంద్రకీలాద్రిపై ఈనెల మూడు నుంచి పది రోజుల పాటు జరిగిన దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు ముగిశాయి. చివరిరోజైన శనివారం రాజరాజేశ్వరీ దేవిగా దుర్గమ్మను అలంకరించారు. యాగశాలలో పూర్ణాహుతి కార్యక్రమంతో దసరా ఉత్సవాలు ముగిశాయి. పూర్ణాహుతి కార్యక్రమానికి దేవాదాయ శాఖ కమిషనర్ సత్యనారాయణ, ఆలయ ఇఒ కెఎస్ రామారావు తదితరులు పాల్గొన్నారు.

పూర్ణాహుతి కార్యక్రమంలో దేవాదాయ శాఖ కమిషనర్ సత్యనారాయణ, ఇఒ రామారావు

విజయ దశమి రోజున యాత్రికులతో పాటు భవానీ మాలధారులు అధిక సంఖ్యలో తరలిరావ డంతో క్యూ లైన్లు కిటకిటలాడాయి. శనివారం రూ.500, రూ.300, రూ.100 టికెట్ల అమ్మకాలను నిలుపుదల చేసి అందరికీ ఉచిత దర్శనం కల్పించారు. రాష్ట్రంలోని పలు జిల్లాలకు చెందిన భవానీలు తరలిరావడంతో ఆదివారం విజయవాడ ఎర్రసంద్రంగా మారిపోయింది. బస్టాండ్, రైల్వేస్టేషన్‌లు కిటకిటలాడాయి.

తెప్పోత్సవం రద్దు

దసరా శరన్నవరాత్రి మహోత్సవాలలో భాగంగా శనివారం సాయంత్రం నిర్వహించనున్న తెప్పోత్సవాన్ని రద్దు చేశారు. గంగా పార్వతి సమేత దుర్గామల్లేశ్వరస్వామికి కృష్ణానదిలో తెప్పోత్సవం జరగాల్సి ఉంది. నదిలో నీటి ఉధృతి కారణంగా తెప్పోత్సవం రద్దు చేశారు. ఉత్సవ విగ్రహాలను కొండపై నుంచి ఊరేగింపుగా తీసుకువచ్చి హంస వాహనంపై ఉంచి పూజలు నిర్వహించారు.

పున్నమి ఘాట్‌లో అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

నారీ శక్తి విజయోత్సవంలో భాగంగా మూడో రోజు పున్నమి ఘాట్ బబ్బూరు గ్రౌండ్స్‌లో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రజలను అలరించాయి. కళాకారులు ప్రదర్శించిన గిరిజన సంప్రదాయ కొమ్మునృత్యం, శివసత్తుల పూనకాలు- పోతురాజుల విన్యాసాలు, జానపద డప్పు నృత్యంతో ఘాట్ ప్రాంగణమంతా సందడిగా మారింది. ఒకవైపు నృత్యం, మరోవైపు జానపద డప్పు వాయిద్యం వాయిస్తూ కళాకారులు ప్రజలను ఆహ్లాదపరిచారు.

భారతీయ స్టేట్ బ్యాంక్
ప్రత్తిపాడు బ్రాంచ్ (బ్రాంచి కోడ్ : 07084), ప్రత్తిపాడు
గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522019

స్వాధీనత ప్రకటన
APPENDIX IV (స్థిరాస్తి కొరకు)
(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 రూల్ 8(1) క్రింద)

ఇందుమూలంగా, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002& సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువుకోవలసిన సదరు చట్టంలోని సెక్షన్ 13 (12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ **భారతీయ స్టేట్ బ్యాంక్, ప్రత్తిపాడు బ్రాంచ్, ప్రత్తిపాడు, గుంటూరు జిల్లా** అధీకృత అధికారిగా దిగువ సంతకందారు నోటీసు లో పేర్కొన్న బకాయి **తేది.30.07.2024** నాటికి **CC ఖాతా నెం. 62377308935కు రూ.14,66,009/- (అక్షరాలా పద్నాలుగు లక్షల అరవై ఆరు వేల తొమ్మిది రూపాయలు మాత్రమే)** పైన తెలిపిన సొమ్ము మీద కాంట్రాక్చువల్ రేటు ప్రకారం భవిష్య వడ్డీ మరియు అయిన ఖర్చులు, కాస్ట్, ఛార్జీలు మొ॥నవి, సదరు అందిన నోటీసు తేది నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించవలసినదిగా **ఋణగ్రహీత(లు) : మెస్సర్స్ భరణి ఎంటర్ ప్రైజస్, ప్రొప్రైటర్‌గా ప్రాతినిధ్యం వహిస్తున్నవారు : శ్రీ ముప్పాళ్ళ బసవ పున్నారావు గారి కుమారుడు సతీష్,** షాపు నెం.2, పాత మద్రాస్ రోడ్, ఆంధ్రా బ్యాంక్ ఎదురుగా, ప్రత్తిపాడు, గుంటూరు జిల్లా-522019. **నివాస చిరునామా :** డోర్ నెం.13-71, నిమ్మగడ్డవారి పాలెం, ప్రత్తిపాడు మండలం, గుంటూరు జిల్లా, **హామీదారు : శ్రీ ముప్పాళ్ళ వీరయ్య గారి కుమారుడు బసవ పున్నా రావు,** డోర్ నెం.13-71, నిమ్మగడ్డవారి పాలెం, ప్రత్తిపాడు మండలం, గుంటూరు జిల్లా-522019 వార్లని కోరుతూ **తేది.30.07.2024 న డిమాండ్ నోటీసు** జారీచేసినారు.

ఇందుమూలంగా ఋణగ్రహీత పైన తెలిపిన డిమాండ్ నోటీసు జారీ చేసిన తరువాత బ్యాంకు వారికి చెల్లించిన **రూ.5,10,000/- (అక్షరాల ఐదు లక్షల పదివేల రూపాయలు మాత్రమే)** మరియు ఋణగ్రహీత / హామీదారుల ప్రస్తుత బకాయి **తేది.08.10.2024** నాటికి **రూ.10,22,430/- (అక్షరాల పది లక్షల ఇరవై రెండు వేల నాలుగు వందలముప్పై రూపాయలు మాత్రమే)** + లోన్ ఖాతాకు జమకాని వడ్డీ మరియు ఖర్చులు.

ఋణగ్రహీత సదరు ఋణాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనారు. ఋణగ్రహీతకు/హామీదారులకు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా సదరు రూల్స్‌లో 8 తో చదివే సదరు యాక్ట్‌లోని సెక్షన్ 13(4) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ ఈ దిగువ సంతకందారు బ్యాంకునకు తనఖా ఉంచిన దిగువ వివరించిన ఆస్తిని **ది.08.10.2024 న స్వాధీనం** చేసుకున్నారు.

సాధారణ ప్రజానీకానికి ముఖ్యముగా ఋణగ్రహీతకు/హామీదారులకు ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా సదరు ఆస్తితో ఎవ్వరు ఎట్టి లావాదేవీలు జరుపరాదు. సదరు ఆస్తులకు సంబంధించిన ఎట్టి లావాదేవీలైనను **తేది.08.10.2024** నాటికి **రూ.10,22,430/- (అక్షరాల పది లక్షల ఇరవై రెండు వేల నాలుగు వందలముప్పై రూపాయలు మాత్రమే)** అయిన ఖర్చులు, కాస్ట్, ఛార్జీలు మొ॥నవి, **భారతీయ స్టేట్ బ్యాంక్, ప్రత్తిపాడు బ్రాంచ్, ప్రత్తిపాడు, గుంటూరు జిల్లా** వారి ఛార్జికి లోబడి ఉంటాయి.

స్థిరాస్తి వివరములు
గుంటూరు జిల్లా , నల్లపాడు సబ్-రిజిస్ట్రార్ ఆఫీస్ లో 02.01.2012 తేదీన రిజిస్టర్ కాబడిన అమ్మకపు దస్తావేజు నెం.21/2012 ప్రకారం **శ్రీ ముప్పాళ్ళ వీరయ్య గారి కుమారుడు బసవ పున్నా రావు** గారికి చెందిన గుంటూరు జిల్లా, గుంటూరు రూరల్ మండలం, పోత్తూరు గ్రామం, ఓబుల్ నాయుడు పాలెం గ్రామ పంచాయితీ ఏరియా, పోత్తూరు గ్రామం శివారు, పోత్తూరు గ్రామ డి.నెం.లు 469 & 470, (ప్లాటు నెం.7) లో ఉన్న 180 చ॥గ॥ల నివాస ఖాళీ స్థలమునకు **హద్దులు : తూర్పు :** 40 అడుగుల వెడల్పు గల రోడ్ (22' - 06"), **దక్షిణం :** ప్లాటు నెం.7ఎ యొక్క స్థలం (72' - 00"), **పడమర :** ప్లాటు నెం.4 యొక్క స్థలం (22' - 06") **ఉత్తరం :** ప్లాటు నెం.6 యొక్క స్థలం (72' - 00").

తేది : 08.10.2024 — సం/- అధీకృత అధికారి
ప్రదేశం : ప్రత్తిపాడు — భారతీయ స్టేట్ బ్యాంక్

HDB FINANCIAL SERVICES
హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్
రిజిష్టర్డు ఆఫీసు: రాధిక, 2వ అంతస్తు, లా గార్డెన్ రోడ్, నవరంగ్‌పుర, అహ్మదాబాద్-09.
బ్రాంచ్ : 76-8-10/1, ఫ్లాట్ నెం.4, భవాని టవర్స్, స్వాతి థియేటర్ రోడ్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, భవానిపురం, విజయవాడ-520012.

ఇ-వేలం అమ్మకం ప్రకటన
(ఋణగ్రహీత/సహా-దరఖాస్తుదారు/ సాధారణ ప్రజానీకానికి) (SARFAESI చట్టం, 2002లోని రూల్ 9(1)తో చదవగల రూల్ 8(6) క్రింద)

దిగువ సంతకందారు **హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారిగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ది ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద దిగువ ఆస్తిని **స్వాధీనం చేసుకోవడమైనది,** దిగువ పేర్కొన్న లోను ఖాతాకు సంబంధించి **"ఏది ఎక్కడ ఉన్నదో & అక్కడ అలాగే ప్రాతిపదికన"** వాటిని విక్రయించే హక్కు కలదు.

దరఖాస్తుదారు& సహ-దరఖాస్తుదారు పేరు & చిరునామా: 1) గంధం సిల్క్స్, 3వ అంతస్తు, షాప్ నెం.228 & 229, వస్త్రలత-బిఆర్‌పి రోడ్, విజయవాడ, విజయవాడ హెచ్‌ఓ-520001, ఆంధ్రప్రదేశ్. **2) గంధం పద్మజ,** డోర్ నెం.10-4-94ఏ, అర్జున వీధి, మల్లికార్జునపేట, విజయవాడ, విజయవాడ హెచ్‌ఓ-520001, ఆంధ్రప్రదేశ్. **3) రాఘవేంద్ర గంధం,** డోర్ నెం.10-4-94ఏ, అర్జున వీధి, మల్లికార్జునపేట, విజయవాడ విజయవాడ హెచ్‌ఓ-520001, ఆంధ్రప్రదేశ్. **4) రాఘవేంద్ర గంధం,** డోర్ నెం.20-126/103, వెంకట్ నోవాస్ ఎలిట్ ఆంధ్రా హాస్పిటల్, గొల్లపూడి ఎదురుగా, విజయవాడ-521225, ఆంధ్రప్రదేశ్. **5) గంధం లక్ష్మి జయశ్రీ,** డోర్ నెం.20-126/103, వెంకట నోవాస్ ఎలైట్, గొల్లపూడి, విజయవాడ, విజయవాడ హెచ్‌ఓ-520001, ఆంధ్రప్రదేశ్. **6) గంధం సత్యనారాయణ,** డోర్‌నెం.20-126/103, వెంకట్ నోవాస్ ఎలిట్, ఆంధ్రా హాస్పిటల్, గొల్లపూడి ఎదురుగా, విజయవాడ-521225, ఆంధ్రప్రదేశ్. **7) గంధం పద్మజ,** డోర్ నెం.20-126/103, వెంకట్ నోవాస్ ఎలిట్ ఆంధ్రాహాస్పిటల్, గొల్లపూడి ఎదురుగా, విజయవాడ-521225, ఆంధ్రప్రదేశ్.
ఖాతా నెంలు: 8286826 & 14722311, పూర్తి బాకీపడిన మొత్తం:12-10-2024 నాటికి **రూ.1,25,48,582/- (రూపాయలు ఒకకోటి ఇరవైఐదు లక్షల నలబై ఎనిమిది వేల ఐదువందల ఎనబై రెండు మాత్రమే), ఋణ భారాల వివరాలు, సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తెలిసినవి:-నిల్**

నివాసిత ఆస్తి వివరాలు: కృష్ణా జిల్లా, విజయవాడ జిల్లా రిజిస్ట్రార్ ఏరియా, విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్ ఏరియా, విజయవాడ, విద్యాధరపురం, వెంకటేశ్వర స్వామి దేవాలయం, ముప్పా వారి వీధి, డోర్ నెం.1-3-27/10 కలిగిన ఆర్.ఎస్.నెం.26/1లోని సైట్ యొక్క 140-24 చదరపు గజాల స్థలంలో నిర్మించబడిన నివాస గృహం ఆస్తి మొత్తం. **సరిహద్దులు: తూర్పు:** చల్లగుళ్ల బాబురావు ఆస్తి, **దక్షిణం:** మునిసిపల్ రోడ్, **పడమర:** చిలకపాటి నాగేంద్ర ప్రసాద్ ఆస్తి,**ఉత్తరం:** దర్బా ఆది శేషు ఆస్తి.
ఈ సరిహద్దుల మధ్య 140-24 చ.గజాలు లేదా 117-25 చ.మీ.ల స్థలంతో పాటు అన్ని సౌకర్యాలతో పాటు ఆర్‌సిసి భవనం నిర్మాణం.

రిజర్వ్ ధర	ధరావత్తు	బిడ్ పెంపుదల మొత్తం	వేలం & తేది సమయం	ఈఎండి చివరి తేదీ & సమయం
Rs.63,00,000/-	Rs.6,30,000/-	Rs.1,00,000/-	29-10-2024 at 11 AM to 12 Noon	28-10-2024 up to 06:00 p.m

టెండర్ మరియు వేలం అమ్మకం యొక్క నియమ నిబంధనలు:
1) 5 నిమిషాల అపరిమిత పొడిగింపుతో పై పట్టికలో పేర్కొన్న తేదీలలో వెబ్‌సైట్: https://www.bankeauction.com ద్వారా వేలం అమ్మకం అనునది **"ఆన్‌లైన్ ఇ-వేలం"** బిడ్డింగ్ ద్వారా నిర్వహించబడును. 2) ఆసక్తిగల బిడ్డరుదారులు తమ ధరావత్తును వెబ్‌పోర్టల్ ద్వారా సమర్పించాలి: https://www.bankeauction.com (యూజర్ ఐడి & పాస్‌వర్డ్‌ను https://www.bankeauction.comలో లాగిన్ ఐడి &పాస్‌వర్డ్ ద్వారా పేరు నమోదు చేసుకోవడం ద్వారా ఉచితంగా పొందవచ్చు. రిజర్వ్ ధరలో 10% ధరావత్తు కోసం పైన పేర్కొన్న **"హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీస్ లిమిటెడ్"** వారి పేరున తీసిన ఆర్డర్/డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా ధరావత్తును చెల్లించాలి. బిడ్డరుదారుచే రిజిస్ట్రేషన్ తరువాత (వన్ టైమ్) వెబ్ పోర్టల్‌లో, బిడ్ పత్రాలను సమర్పించే చివరి తేదీ &సమయానికి ముందు వెబ్ పోర్టల్‌లో అప్‌లోడ్ చేసిన కింది పత్రాల కాపీలను పొందాలని నిర్ణీత బిడ్డర్/కొనుగోలుదారులకు అవసరం. i) NEFT/RTGS చలాన్ లేదా డిమాండ్ డ్రాఫ్ట్ యొక్క కాపీ, ii) పాన్ కార్డు కాపీ; iii) గుర్తింపు/ చిరునామా ప్రూఫ్ (కెవైసి) యొక్క రుజువు. ఓటరు ఐడి కార్డు/డ్రైవింగ్ లైసెన్స్/పాస్‌పోర్ట్ మొదలైన వాటి యొక్క స్వీయ-ధృవీకరించబడిన కాపీ; ఇది లేకుంటే బిడ్ తిరస్కరించబడుతుంది. అనుబంధం-II & III యొక్క స్కాన్ చేసిన కాపీని అప్‌లోడ్ చేస్తోంది (వెబ్ పోర్టల్: https://www.bankeauction.com నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు) నింపిన తర్వాత & తగిన సంతకం చేయడం కూడా అవసరం. 3) [illegible]

తేది: 13-10-2024, ప్రదేశం: విజయవాడ — సం/- అధీకృత అధికారి, హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్.

यूनियन बैंक ऑफ इंडिया — యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
కోడూరు బ్రాంచి : కోడూరు, కృష్ణా జిల్లా.

ఈ-వేలం అమ్మకం ప్రకటన
సెక్యూరిటైజేషన్ మరియు రీ కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కోడూరు బ్రాంచి అధీకృత అధికారిగా దిగువ సంతకందారు సదరు చట్టం నందలి [illegible]

ఋణగ్రహీత వివరములు : 1) శ్రీ అద్దంకి శ్రీనివాసరావు, [illegible]

స్థిరాస్తి వివరములు
[illegible]

రిజర్వుధర (రూ.): 15,90,000/- ధరావత్తు రూ: 1,59,000/- బిడ్ పెంపుదల మొత్తం రూ: 20,000/-

వేలం అమ్మకం యొక్క వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కొరకు https://ebkray.in మరియు www.unionbankofindia.co.in [illegible] 96034 67282, Mail ID: ubin0813958@unionbankofindia.bank

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూలు 8(6)/ రూలు 9(1) అనుసరించి ఋణగ్రహీతకు 15 రోజుల అమ్మకపు నోటీసు
[illegible]

తేదీ : 11-10-2024 — సం/- అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
ప్రదేశం : కోడూరు

గమనిక : పేపర్ ది. 19-09-2024 నాటి ఈ-వేలం నోటీసును [illegible] ది. 09-10-2024న [illegible]

"సామాజిక జీవితం లేకపోతే సాహిత్యం అనేదే సాధ్యం కాదు. ఈ సంగతి జ్ఞప్తిలో ఉంచుకుంటే సాహిత్యం ఎందుకు? ఎవరికి? అనే రెండు ప్రశ్నలకూ జవాబు వస్తుంది.

- మహాకవి శ్రీశ్రీ

అతడు మరణించలేదు

ప్రజలకు గుండెను చీల్చి
వీలునామాగ రాసిచ్చినవాడు
భయంభయంగా వున్న బాధితుల పక్షంగా
సడలని పిడికిలై భరోసానిచ్చినవాడు
చిక్కులు చుట్టుముడతాయనీ తెలిసినా
హక్కుల గర్జన చేసినవాడు
రెండుకాళ్లూ లేవు
ఏం చేయగలడన్న అహంకారం ముందు
సంకెళ్లను ధిక్కరించాడు
కటకటాల చీకటిలోకి నెట్టినా
అతడిలో ఉద్యమసూర్యుడు అస్తమించలేదు

నియంతల కుర్చీలకు
చరిత్రలో తావుంటదో లేదో
నీ చక్రాల కుర్చీ ఇపుడొక
చెరపలేని చారిత్రక గ్రంథం!

కోర్టులెందుకు... చట్టాలెందుకు...
దేశం నుదుటన డెమోక్రసీ లేబులెందుకు!?
ప్రశ్నలే విజ్ఞానమన్న మట్టి మీద
ప్రశ్నలు వేసిన గొంతుకే ఆటంకాలెందుకు!?
దొంగచాటు యుద్ధమే ఓటమి
ప్రశ్నకు దీటుగ సమాధానమీయటమే గెలుపు
అవతల గొంతు పెగలనపుడే
దివ్యాంగుడు దివ్య పురుషుడైనాడు!

అతడు మరణించలేదు
విప్లవగాలిలో పరివ్యాప్తమయ్యాడు
అన్యాయ నిరసనగా
నిలబడ్డ ఏ రాస్తారోకోలోనైనా
అతడు దిక్సూచీగా సడి చేస్తూనే వుంటాడు
అతడు అడవిలోని వాడు కాదు
ఊరిలో నగరాల్లో హృదయాల్లో
ఏపుగా విస్తరించిన మోదుగు చెట్టు
కాలమైనా కూలిపోతుందేమోగానీ
అతడు కూలిపోడు

అతడికి మరణం లేదు!

- మెట్టా నాగేశ్వరరావు

రక్తవర్ణ లావా

చైతన్యానికి చావు లేదు
ప్రశ్నించే గొంతులు మూగబోవు
ఎగసిపడే అగ్నిజ్వాలలను ఆపగలరేమోగానీ
ఎర్రమందారం గుండెనుంచి స్రవించే
రక్తవర్ణ లావాని మాత్రం ఆర్పలేరు
ఎదురైన నిర్బంధాల నుంచే
ఎరుపెక్కిన కేతనం ఉదయిస్తుంది!
అరుణవర్ణ ఆకాశాన
సిందూరం శిరమెత్తుతుంది
విప్లవం మూడక్షరాలే కావొచ్చు
పిడికిలి బిగించి ఉరిమితే
విశ్వమంతా ఉద్యమాల నెగడు రాజుకుంటుంది
మతోన్మత్త మాయావుల మత్తు వదిలిస్తుంది
ఒక్క గొంతు మూగబోతే
చైతన్యం ఊపిరి ఆగిపోదు
రగిలించిన స్ఫూర్తి వీగిపోదు
వేలాది నక్షత్రాల గొంతులై
లక్షలాది వెలుతురు ఈటెలై
విశ్వమంతా విప్లవాలను విత్తుతాయి
ఉద్యమాల పంటలు పండుతాయి
రాబోయే ఇతిహాసం కోసం
రాస్తున్న ఉద్యమం చరిత్ర ఇది
అందులో నీకూ ఓ పేజీ వుంది...
శరీరం సహకరించకున్నా
సడలని ఉక్కు సంకల్పం నీది
నమ్మిన సిద్ధాంతం కోసం
చివరి క్షణంవరకూ పోరాడిన ఆత్మవిశ్వాసం నీది
అలుపెరుగని అరుణకిరణమా...
భావితరానికి స్ఫూర్తి శిఖరమా...
నీకిదే మా జోహారు మిత్రమా...

- రాజాబాబు కంచర్ల

బలహీనుల స్వరం

ఇప్పుడు నిద్ర పోతుంది ఈ రాజ్యం
రాజ్యానికి అంతిమమైనప్పుడు
ప్రశ్నించే గొంతుక మూగబోయిన ప్రతిసారి
రాజ్యం ఒక రెప్పపాటు కాలం కునుకు తీస్తుంది

నువ్వు చక్రాల బండి పైనుంటేనేమి
ఛత్రం ఊచలు లెక్కపెట్టాల్సిందే
కాలయాపనతో ఇరుకున పడాల్సిందే
నువ్వు చేసిన నేరమంతా
ప్రజల హక్కులకై ప్రశ్నించడమే!

వెలుగు దారులకై నీ ప్రయత్నం
జైల్లో చీకటి గదిలో పడేస్తుంది
నీ శరీరం చిక్కిశల్యమయ్యాక
అదే రాజ్యం నిన్ను
నిర్దోషిగా విడిచి పెట్టేస్తుంది!

నీ మరణం రాజ్య దమనకాండకు ప్రతీక
నీ స్వరం బడుగు బలహీనులకు జ్ఞాపిక
నీ స్ఫూర్తితో ప్రజలు చైతన్యవంతులై
రాకపోరు ఏదో ఒక రోజు
రాజ్యహింసను తరిమికొట్టడానికి ...

- వినోద్ కుత్తుం
96343 14502

27న యానాంలో కవి సంధ్య స్వర్ణోత్సవ సభ

కవి సంధ్య , కవిత్వ పత్రిక స్థాపించి 50 సంచికలు పూర్తి చేసుకున్న సందర్భంగా అక్టోబర్ 27 ఆదివారం ఉదయం 10 గంటలకు యానాం గీతా భవన్‌లో స్వర్ణోత్సవసభ జరుగుతుంది. ఈ సందర్భంగా స్వర్ణోత్సవ సంచిక ఆవిష్కరణ, వాడ్రేవు చిన వీర భద్రుడు, పాయల మురళీకృష్ణలకు కవితా పురస్కారాలు, పది మందికి సంధ్య ప్రతిభా పురస్కారాల ప్రదానం, శిఖామణి మలయాళ కవిత్వ గ్రంధావిష్కరణ, కవి సమ్మేళనం ఉంటాయి.

-డా. శిఖామణి

20న రాజాం రచయితల వేదిక సమావేశం

ఈ నెల 20 ఆదివారం ఉదయం 10 గంటలకు విజయనగరం జిల్లా, రాజాంలో గల విద్యానికేతన్ పాఠశాలలో రాజాం రచయితల వేదిక 117వ సమావేశం జరుగుతుంది. రౌతు గణపతి రావునాయుడు అధ్యక్షతన జరుగనున్న ఈ సమావేశంలో 'వంశవృక్షం నవల - పరిశీలన' అనే అంశంపై పొదిలాపు శ్రీనివాసరావు ప్రసంగిస్తారు.

- గార రంగనాథం

మరల ఇదేల గీతాంజలి?



అనుసృజన

తెలుగులో రామాయణం రాసిన వారిని మొదటి నుండి లెక్కిస్తే పెద్ద జాబితాయే తయారవుతుంది. రవీంద్రనాథ్ గీతాంజలి తెలుగు అనువాదాల విషయంలో కూడా ఇదే పరిస్థితిని గమనిస్తాం. సరే ఒక్కొక్కరు వారి వారి అభిరుచి మేరకు అనువాదం చేసి ఉండవచ్చు. కవి సమ్రాట్ విశ్వనాథ సత్యనారాయణ గారన్నట్టు ఎవరి రచనలు వారిష్టం... అయితే కారణాలేవైనా కావచ్చు మనం ఇప్పటికీ గీతాంజలికి చలం అనువాదాన్ని ప్రామాణికంగా భావిస్తూ చదువుతుంటాం. ఆంగ్ల కవి ఔ దీ'మ్ఫం అన్నట్టు ప్రతిరోజూ అందులో ఒక గేయాన్ని పాడుకోవడం ద్వారా ప్రపంచం నుంచి మనల్ని చుట్టుముట్టిన అన్ని కష్టాలను మరచిపోతాం. గీతాంజలి ఇదివరకే చాలామంది చాలాసార్లు చదివి ఉండవచ్చు. బెంగాలీ, ఆంగ్లం బాగా వచ్చిన వారైతే ఇక చెప్పాల్సిన పనిలేదు. మన భాషలో కూడా చదివిన వాళ్ల సంఖ్య తక్కువేమీ కాకపోవచ్చు. మరి ఇప్పుడు కొత్తగా ఏముంటుంది గీతాంజలి గురించి మాట్లాడటానికి? కానీ, ఈ సందర్భంలో గీతాంజలి గురించి కన్నా అది అనువదించిన పద్ధతి గురించే ఎక్కువ చర్చ జరగాలి.

మానవుని కృంగదీసే నిరాశానిస్పృహల నుంచి కాస్త ఉపశమనం కావాల్సి వచ్చినపుడు, సకల సృష్టిని ప్రేమభావంతో చూసి శ్రమ యొక్క గొప్పదనం తెలియపరచడంలోనూ గీతాంజలి విశిష్టత దాగి ఉందని ఇవాళ కొత్తగా చెప్పుకుంటున్న విషయమేమీ కాదు. మార్మికతలో కూడా మాధుర్యముంటుంది. అది అనుభూతికి చెందిన అంశం. శబ్దంలో కూడా ఒక ఆకర్షణ ఉంటుంది... అది భాషా సౌందర్యానికి సంబంధించిన అంశం. తాత్వికతలో కూడా సౌరభం ఉంటుంది... అది లోచూపునకు సంబంధించిన అంశం. వీటన్నిటినీ నింపుకున్న గీతాంజలిని రవీంద్రనాథ్ రాసే సమయంలో భక్తి మార్గం బలంగా ఉంది. ఆ మార్గాన్ని రవీంద్రనాథ్ బలపరిచారా లేదా నిరసించారా? ఈ రెంటి మధ్య ఉన్న సున్నితపు తెరను తొలగించకుండా చదివి అర్థం చేసుకున్నవాళ్ళు కొందరైతే... దానిని తొలగించి అంతర్లీనమైన భావుకతను పట్టుకున్న వాళ్ళు కొందరుంటారు. అలా అర్థం చేసుకుని అనుసృజన చేసిన వారిలో గండేడ గౌరునాయుడు కూడా ఒకరు.

"ఎంత గొప్పదో నీ కృప స్వామీ
నన్ను అనంతుణ్ణి చేసినావు
అది నీ ఆనందం" అని ప్రారంభ గేయంలోనే

భాషలో సౌందర్యం మనల్ని ఆకర్షిస్తుంది. ఇక్కడ సంప్రదాయ అన్వయం కంటె కూడా వ్యక్తిగత ఇష్టం ముడిపడి ఉంటుంది. దైవం పట్ల ఏ నమ్మకం లేని వారిని కూడా ఆకట్టుకునే గీతాంజలిలో ఎక్కడా దేవుని యొక్క నిర్దిష్టమైన చిత్రణ లేదు. విశ్వసించే ఆలోచనతోనే ముడిపడి ఉంటుదన్న విషయం గౌరునాయుడు బాగా ఆకళింపు చేసుకున్నారని ఈ అనువాదం పాఠకుడికి చేరడంలో అట్టే సమయం తీసుకోదు.

"ఈ మట్టి పాత్రను పలుమార్లు ఒలకబోసి / నింపుతావు మళ్ళీ మళ్ళీ నవజీవనం/ ఈ చిన్ని వేణువును కొండ కోనల తిప్పి/ పూజించే నవ్య స్వరమాధుర్యం." ఈ గేయాలు ఇక్కడ అనువదించబడ్డాయి అనడం కంటే కూడా పునర్నిర్మాణాన్ని పొందాయని నాలాంటి సామాన్య పాఠకుడు అనుకుంటే అది తప్పో ఒప్పో అని కూడా ఎవరినైనా తేల్చమని ఎందుకంటాం.

మనవాళ్ళు ఎంతో గొప్పగా ఆధ్యాత్మికతలో లీనమైపోయామనుకుంటారు గాని ప్రార్థనల విషయంలో చాలా హడావిడిగా ముగుస్తాయి. ఆచారాల పేరిట మనవాళ్ళ తీసుకునే సమయంతో పోలిస్తే ఒంటరిగా కూర్చొని తన ఆరాధ్యంతో సంభాషణ చేయడానికి తీసుకున్న సమయం అస్సలు లెక్కకు రాదు. రవీంద్రనాథ్ ఆలోచనకు ఇసుమంత భంగం కలగకుండా గౌరునాయుడు తెలుగీకరించడం ఇక్కడ మనం గమనిస్తాం. భాష ఎంత అందంగా ప్రయోగించారో అంతే లెక్కన అంత్యప్రాసల సౌందర్యం సహజమైన రీతిలో ఆకట్టుకుంటుంది. ఆంగ్ల భాషలోని గేయాలు తనలోకి ఇంకింపజేసుకొని అనుసృజన చేసి ఉంటే తప్ప ఈ గేయాలు ఇలా వచ్చి ఉండవు.

'ఒక్క క్షణం నీ పక్కన విశ్రమించనీ/
పనులా అవి ఎప్పుడూ ఉన్నవే గాని
నిను చూడక మనసుకు ఏమున్నది శాంతి?
నిను చేరని బ్రతుకున ఏదీ విశ్రాంతి?
ఎంత చిన్న పనిగానీ జలధిగ తోచే భ్రాంతి.
తెలిసెనేదొ నీ తావు నీవుండే నెలవు
దిక్కుమొక్కులేని జనంలోనె కదా నీ కొలువు
నిరుపేదల నిర్భాగ్యుల హీనుల అతి దీనుల
నీరింకిన కన్నుల్లో ఉన్నది నీ పద పీఠం
శ్రమసౌందర్యం నీవని చేతలలో ప్రకటిస్తా..
నా చేతుల నీవొసగిన చేవవుంది గనుక ...

మనం ఇక్కడ మూలకవి అంతరంగాన్ని అనువాదకవి ఎంత స్పష్టంగా మనముందుంచారన్న అంశం గమనిస్తాం. సాధారణ ప్రజలు పూజించే మూర్తి ఎక్కడుంటుంది? అది తెలుసుకునే ప్రయత్నం జరిగిందా? ఆ పద పీఠం ఎక్కడ కొలువై ఉంటుందో తెలుసుకోమని చెప్పే కవి భావజాలాన్ని గౌరునాయుడు గేయం చాలా సంక్షిప్తమైన పదాలతో సమున్నతమైన భావాన్ని మనకు చేరవేస్తుంది.

మన హృదయాలను నిష్కల్మషంగా ఉంచుకోకుండా చేసే దైవ పూజలు అనవసరం అంటూ మార్మికంగా హితబోధ చేసిన విషయాన్ని ఎక్కడా విస్మరణకు లోను కానివ్వకుండా ప్రతిధ్వనింప చేయడంలోనూ... గీతాంజలిలో అన్ని గేయాలు కప్పే ఓదార్పు దుప్పట్ని కరుణ రసాత్మక పదజాలంతో ఎంబ్రాయిడరీ చేసి మరీ అలంకరించడంలోనూ గౌనా విజయం సాధించారు.

"అదిగో ఆ గది మూల ఉంది మట్టిదీపం
ఆ దీపంలో ఏదీలేదే తేజం నువ్వా ఇంతేకదా
నవ్వనేల మనసా నీకన్నా మిత్తినయం అది నీకు తెలుసా"

మన హృదయాల్లో ఉన్న ఆరాధ్యాన్ని మనం మరచిపోవడాన్ని నిరసించే గేయాల ఆత్మను పట్టుకోవడం, ఎక్కడెక్కడో వెతుకులాడే ఈ సమాజం.. అతడి ప్రేమలో పడటం గానీ, స్నేహితుడిగా ప్రకటించుకోవడంలో గాని వేసే తప్పటడుగుల్ని ఎత్తి చూపే పారదర్శకతను అనువాదంలోకి ఏ పొరపాటూ లేకుండా బదిలీ చేయగలగటం చూసినపుడు మనం కవితో కలిసి నడుస్తాం. "నాతోనే ఉంటాడు నేనైన వాడు.." అన్న మాటొక్కటి తెలియని మానసిక స్థైర్యాన్ని అందించవచ్చు.

నిర్భయంగా మనసు తలెత్తుకు తిరగాలని కవి ఆకాంక్షించినపుడో... పరాధీనతలో ఉన్న దేశాన్ని మేల్కొలుపు అంటూ కాలాన్ని ప్రార్థించినపుడో... ఎదలో సుడిరేగే మాటలు పలకించమన్నప్పుడో.. మాట తొట్రు పడకముందె కొత్త రాగాలు మొలిపించమన్నప్పుడో... మోక్షమిచ్చే మార్గం సన్యాసమా? వైరాగ్య చిహ్నం కాషాయమా? అంటూ ప్రశ్నించినపుడో.. అనువాదకుడి శ్రద్ధ మన గొంతుల్ని కలుపుకుంటుంది.

మరణమా! నా జీవన కావ్యాంతిమ చరణమా...నీ రహస్యమేదో.. నా చెవిలో వినిపించుమా.. మరణం కూడా జీవితంలో ఒక తీయనైన ఘట్టమే కదూ, మరణాన్ని కూడా ఆనందంగా అహ్వానించాలని ఆ రహస్యాన్ని వినాలని నైరాశ్యాన్ని దూరం చేసే తాత్వకతను విస్తృతం చేసిన కవికీ మనకీ మధ్య అనువాదకుని కష్టానికి మనం ఆహా అంటాం. ఊహలోకి జారుకుంటాం.

ఈ పుస్తకం అందరి ఇళ్లలోనూ ఉంచుకోవాలి. అనువాదకుడు ఎలా తన తండ్రి మరణించిన సమయంలో పొందిన ఆర్తిలో ఈ అనువాదానికి పూనుకున్నాడో బహుశా ప్రతి మనిషీ అలాంటి ఏదో ఒక వేదనకి గురయ్యే సందర్భంలో ఈ పుస్తకం ఒక సాంత్వన చేకూర్చవచ్చు. జీవితం పట్ల మరింత విలువను పెంచవచ్చు. ఏ సమ్మతీ కోరని అనుమతి అడిగే అనేకానేక సందర్భాల్లోకి మనల్ని లాక్కుపోవడంలో.. మనదైన హృదయం సమర్పించే సమయంలోకి పయనింప చేయడంలో ముగింపు లేని గీతాంజలికి ఈ అనువాదం అణువణువునా మనిషితనాన్ని పరితపించేందుకు మరో సఫలీకృతమైన ప్రయత్నం.

- పాయల మురళీకృష్ణ
83094 68318

హరిలో రంగ హరి (సాంఘిక పద్య నాటకం)

ఇది అతని సంతకం నాటకంలోని ఓ దృశ్యం

కళ్లకు కట్టిన సామాజిక దృశ్యం

ఉభయ తెలుగు రాష్ట్రాల్లో కళల కాణాచి, తెనాలి- ఓ ముఖ్యమైన నాటక పరిషత్తుగా ఇటీవల సంవత్సరాల్లో గుర్తింపు పొందింది. వేద గంగోత్రి ఫౌండేషన్ (విజయవాడ) వారితో కలిసి వరసగా నాలుగో సంవత్సరం జాతీయస్థాయి పోటీలు గుంటూరు జిల్లా తెనాలిలో వీణా అవార్డ్స్ నాటకోత్సవాలు - 2024 అక్టోబర్ 7 - 12 తేదీల్లో విజయవంతంగా నిర్వహించారు. ప్రదర్శించిన ప్రతి సాంఘిక పద్య నాటకానికి రూ. 50 వేలు, సాంఘిక నాటకానికి రూ. 40 వేలు, సాంఘిక నాటికకు రూ. 25 వేలు చొప్పున... రచయితకు రూ. 7,500, రూ. 5 వేలు వంతున అందజేశారు. పద్య నాటకానికి వ్యక్తిగత బహుమతులు మాత్రమే ఇవ్వగా.. ప్రదర్శనా పారితోషికంతో పాటు నాటకానికి ఉత్తమ, ద్వితీయ ప్రదర్శనలకు రూ. 60 వేలు, రూ. 50 వేలు, నాటికలకు వరసగా రూ. 50 వేలు, 40 వేలు, 30 వేలు.. ఇంకా పలు వ్యక్తిగత ఆకర్షణీయ బహుమతులు కూడా ప్రదానం చేశారు. కళల కాణాచి స్థాయి బహుమతులు, కళాకారుల పట్ల ఆదరణ వంటి ముఖ్య విషయాల్లో (ప్రధాన) పరిషత్తులు బేరీజు వేసుకుంటాయంటే వ్యవస్థాపక అధ్యక్షులు డా. బుర్రా సాయి మాధవ్, వేద గంగోత్రి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు డా. జీవీఎన్ఆర్ఎస్ఎస్ఎస్ వరప్రసాద్ తదితరులతో కూడిన కోర్- టీమ్ అవిరళ కృషి ముఖ్య కారణం. ఈ నాటిక, నాటకాలు నేడు సమాజంలో పెచ్చరిల్లుతున్న వివిధ ధోరణులను కళ్లకు కట్టాయి. ఆయా సమస్యలను, సవాళ్లనూ ప్రతిభావంతంగా చర్చించి, పరిష్కారాలను కూడా సూచించాయి.

ఫలితాలు

సాంఘిక నాటకాలు : ఉత్తమ ప్రదర్శన : స్వేచ్ఛ, ఉఉత్తమ నటుడు : గోవాడ వెంకట్. ఉత్తమ ద్వితీయ ప్రదర్శన : మంత్రనగరి, ఉత్తమ నటి : సురభి ప్రభావతి (27వ మైలు రాయి), ఉత్తమ ప్రతినాయకుడు : పి రామారావు.

నాటికలు : ఉత్తమ ప్రదర్శన, ఉత్తమ దర్శకుడు, ఉత్తమ నటుడు (కావూరి సత్యనారాయణ) చిగురు మేఘం; ద్వితీయ ఉత్తమ ప్రదర్శన, ఉత్తమ రచన : నా శత్రువు; ఉత్తమ తృతీయ ప్రదర్శన : మతమా మానవత్వమా; ఉత్తమ నటి : సురభి లలిత (నిశి); ఉత్తమ ప్రతినాయకుడు : మంజునాథ (ఇది రహదారి కాదు)

పద్య నాటకాలు : ఉత్తమ నటుడు, ఉత్తమ రచన (పోలుదాసు శ్రీనివాసరావు.. హరిలో రంగ హరి); ఉత్తమ దర్శకుడు: కొల్లా రాధాకష్ణ (యుద్ధం)? ఉత్తమ నటి : సురభి ప్రభావతి; ఉత్తమ ప్రతినాయకుడు : సురభి నిఖిలేష్. మరిన్ని వ్యక్తిగత బహుమతులు కూడా అందించారు.

సాంఘిక నాటకాలు : మంత్రనగరి : కృత్రిమ మేధస్సుపై విపరీతంగా ఆధారపడటం అత్యంత అసంబద్ధం, అరిష్టం అని చైతన్య కళా స్రవంతి (ఉక్కునగరం) విశాఖపట్నం బృందం ఆకట్టుకునేలా ప్రేక్షకులకు ఉద్బోధిస్తుంది. ప్రేమలు,

పలు బహుమతుల్ని కొల్లగొట్టిన సాంఘిక నాటకం 'స్వేఛ్ఛ' దర్శకుడు బి ఎం రెడ్డి (హైదరాబాద్)

గురి తప్పిన వేట సాంఘిక నాటిక కళాకారులను, దర్శకుడు వై ఎస్ కృష్ణేశ్వరరావును సత్కరిస్తున్న డా. బుర్రా సాయిమాధవ్

రంగస్థలం

ఆప్యాయతలు వంటి సాధారణ మానవ సంబంధాల్ని సైతం తోసిరాజనడాన్ని తీవ్రంగా ఆక్షేపిస్తూ మనుషులు మరబొమ్మలుగా మారిపోయే ప్రమాదాన్ని రచయిత మాడభూషి దివాకర్ బాబు ప్రభావవంతంగా ప్రస్తావించారు. కృత్రిమ మేధను మానవ మేధతో అనుసంధానిస్తూ సమర్థంగా సద్వినియోగం చేసుకోగలిగితేనే యంత్ర నగరాలు కాకుండా మంత్రనగరాలవుతాయంటారాయన. పి బాలాజీ నాయక్ దర్శకత్వంలో నటీనటులు తమ పాత్రలకు న్యాయం చేశారు. స్వేచ్ఛ : స్వేచ్ఛ అంటే మనసుకు నచ్చినట్టు, ఇష్టం వచ్చినట్టు సాగించుకోవడం, ప్రవర్తించడం కాదు అంటారు రచయిత (మూల కథకులు) పిఎస్ నారాయణ. స్వేచ్ఛలో నిర్ణయాత్మక నియంత్రణ, సంరక్షణతో కూడుకున్న స్వచ్ఛత ఉండాలని చాటింది విశ్వశాంతి కల్చరల్ హైదరాబాద్ బృందం. పరమాత్ముని శివరాం నాటకీకరణకు బి ఎం రెడ్డి దర్శకత్వంలో నటవర్గం జీవం పోసింది. 27వ మైలు రాయి : సస్పెన్స్ థ్రిల్లర్ తరహాలో ఈ నాటకాన్ని పి టి మాధవ్ రచించగా, యంగ్ థియేటర్ ఆర్గనైజేషన్, విజయవాడ బృందం ఆర్.వాసుదేవరావు దర్శకత్వంలో సమర్థంగా ప్రదర్శించింది. అడ్డమైన అన్ని కేసుల్నీ ఒప్పుకోకూడదు అని లాయర్లకు కనువిప్పు కలిగించే సారాంశాన్ని నటీనటులు ప్రేక్షకుల కళ్లక్కట్టారు. చట్టంలో ఉన్న లొసుగుల మాటున క్రిమినల్ లాయర్ దుర్నీతికి, అత్యాశకు అన్యాయమైపోయిన పాత్రలో పవన్ జీవించారు. ఇది అతని సంతకం : సమస్యలను ఎదుర్కోవడంలో రాజీపడక సమయస్ఫూర్తితో నెగ్గుకురావడం ప్రధాన ఇతివృత్తంగా సాగిన నాటకం. జీవిత చరమాంకంలో సైతం మరింత ప్రణాళికాబద్ధ జీవన విధానానికి కొడుకు, కోడలు రూపంలో ఎదురైన సవాళ్లకు వెరవని ప్రధాన పాత్రలో దర్శకుడు ఎన్ రవీంద్రరెడ్డి మెప్పించారు. 'స్నిగ్ధ' రచనను అభినయ ఆర్ట్స్, గుంటూరు వారు ఆద్యంతం రక్తికట్టించారు.

సాంఘిక నాటికలు : చిగురు మేఘం : గ్రామాల్లో ప్రజానీకానికి వైద్యసేవలు అందించాల్సిన ఆవశ్యకతను తుది లక్ష్యంగా వెల్లడిస్తుంది అమరావతి ఆర్ట్స్, గుంటూరు వారి ఈ నాటిక. కావూరి సత్యనారాయణ రచన, ఏపూరి హరిబాబు దర్శకత్వం. గురి తప్పిన వేట : ఎలాగైనాసరే కలిగినోళ్ల పంచనజేరి.. విశ్వాసం పొంది.. డబ్బు సంపాదించాలన్న ఓ యువకుడి (పక్కా రెక్కీ సహా) అతి వినయం ప్లాన్ చివరి క్షణంలో విఫలమవ్వడం ప్రధాన ఇతివృత్తం. సుధ మోదుగు మూలకథను పిన్నమనేని మృత్యుంజయరావు నాటకీకరణలో వైఎస్ కృష్ణేశ్వరరావు దర్శకత్వంలో రసఝరి, పొన్నూరు టీమ్ మెప్పించింది. నా శత్రువు : సెల్ ఫోన్, లాప్టాప్, ఫేస్బుక్, ఇన్స్టాగ్రామ్ ఇత్యాది అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతోనే సర్వస్వం అనుకునే వ్యసనపరులు జీవితాన్ని చేజేతులా ఎలా బూడిదపాలు చేసుకుంటారో కళ్లక్కట్టింది యువభేరి థియేటర్ ఆర్గనైజేషన్, హైదరాబాద్ బృందం. రచన అక్కల తామేశ్వరయ్య, దర్శకత్వం వడ్డాది సత్యనారాయణ. ఇది రహదారి కాదు : పెళ్లి చేసుకోకుండా సహజీవనం సాగించే దిక్కుమాలిన సంస్కృతికి పుట్టిన పిశాచి రూపం 'డింక్' (డ్యూయెల్ ఇన్కమ్, నో కిడ్స్) సంస్కృతి తీవ్ర దుష్పరిణామాల్ని చర్చిస్తుంది ఈ నాటిక. ఆకురాతి భాస్కర్ చన్ద్ర రచనను మిత్ర క్రియేషన్స్, హైదరాబాద్ కళాకారులు ఎస్ఎం బాషా దర్శకత్వంలో హృద్యంగా ప్రదర్శించారు.

ఇంకా.. మద్దుకూరి ఆర్ట్ క్రియేషన్స్, చిలకలూరిపేట వారు 'మా ఇంట్లో మహా భారతం' సందేశాత్మక హాస్య నాటికను... వంజారి కృష్ణమూర్తి రచన 'నేనేం చేసుకుంటాను' నాటికను పూర్ణోదయ ఆర్ట్స్, చీరాల బృందం పూర్ణా సత్యం దర్శకత్వంలో... పోలుదాసు శ్రీనివాసరావు రచన, దర్శకత్వం 'నిశి' నాటికను వెలగలేరు థియేటర్ ఆర్ట్స్, వెలగలేరు వారు.. కంచర్ల సూర్యప్రకాశరావు రచన 'మతమా మానవత్వమా' నాటికను లలితశ్రీ కళానికేతన్, శ్రీకాకుళం వారు ఎల్ రామలింగస్వామి దర్శకత్వంలో.. 'ఋతువు లేని కాలం' నాటికను (రచన: ఏ అగస్త్య, దర్శకత్వం : వై. బి. చౌదరి) కళానికేతన్, వీరన్నపాలెం కళాకారులు ప్రేక్షక జన రంజకంగా ప్రదర్శించారు.

సాంఘిక పద్య నాటకాలు : సంజ వెలుగు (రచన: తడకమళ్ల రామచంద్రరావు, దర్శకత్వం: వెంకట్ గోవాడ), 'అష్టమ వసువు' (రచన: డా. బొక్కా శ్రీనివాసరావు, దర్శకత్వం: నాయుడు గోపి); 'యుద్ధం' (రచన: ఆకురాతి భాస్కర్ చన్ద్ర.. డా. బొక్కా శ్రీనివాసరావు, దర్శకత్వం: కొల్లా రాధాకష్ణ); 'హరిలో రంగ హరి' (మూలకథ: బ్నిం, నాటకీకరణ, దర్శకత్వం: పోలుదాసు శ్రీనివాసరావు, పద్యరచన: హెచ్ వీ ఎల్ ప్రసాద్ బాబు) ప్రదర్శించారు.

పరిషత్ న్యాయ నిర్ణేతలు : సాంఘిక పద్య నాటకాలు- అంబదాస్, ఎం. రామలింగేశ్వరరావు, గుమ్మడి విమల కుమారి.

సాంఘిక నాటికలు, నాటకాలు : గోపరాజు రమణ, వి. వేణుగోపాలరావు, జీ పద్మాజీ ప్రభాకర్.

మొత్తం పరిషత్ కార్యక్రమాలను ప్రధాన కార్యదర్శి గోపరాజు విజయ్, సహాయ కార్యదర్శి డా. అయినాల మల్లేశ్వరరావు, కోశాధికారి దేవరపల్లి భవాని, వ్యవస్థాపక కార్యదర్శి జనాబ్ షేక్ జానీ బాషా, మీడియా ఇన్చార్జ్ కనపర్తి మధుకర్, నాటకరంగ ప్రముఖులు డి రామకోటేశ్వరరావు తదితరులు సమన్వయంతో పర్యవేక్షించారు.

- జి వి రంగారెడ్డి

'స్వేఛ్ఛ' నాటకంలోని ఓ రసవత్తర సన్నివేశం

గ్రామీణ స్థానిక సంస్థలకు రూ.988 కోట్లు

- రాష్ట్రానికి 15వ ఆర్థిక సంఘం నిధులు విడుదల

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో : ఆంధ్రప్రదేశ్‌లోని గ్రామీణ స్థానిక సంస్థల కోసం కేంద్ర ప్రభుత్వం 15వ ఆర్థిక సంఘం నిధులను విడుదల చేసింది. రూ.988 కోట్లకుపైగా మొదటి విడత విడుదలైనట్లు కేంద్ర పంచాయతీరాజ్ మంత్రిత్వశాఖ ప్రకటించింది. ఆంధ్రప్రదేశ్‌లోని గ్రామీణ స్థానిక సంస్థలకు (ఆర్‌ఎల్‌బి) 2024-25 ఆర్థిక సంవత్సరానికి 15వ ఆర్థిక సంఘం గ్రాంట్‌ల మొదటి విడతను కేంద్రప్రభుత్వం విడుదల చేసింది. రాష్ట్రానికి అన్‌టైడ్ గ్రాంట్లు మొత్తం రూ.395.5091 కోట్లు, టైడ్ గ్రాంట్‌లు మొత్తం రూ.593.2639 కోట్లు విడుదల చేసింది. ఈ నిధులు రాష్ట్రంలో సక్రమంగా ఎన్నికైన తొమ్మిది అర్హతగల జిల్లా పంచాయతీలు, 615 అర్హతగల బ్లాక్ పంచాయతీలు, 12,853 అర్హతగల గ్రామ పంచాయతీలకు సంబంధించినవని మంత్రిత్వశాఖ పేర్కొంది.

పదేళ్లు జైలులోనే ప్రొఫెసర్ సాయిబాబా

- అక్రమ కేసులతో జైలు జీవితం
- ఒక్క అభియోగం కూడా రుజువుకాలేదు
- మోడీ సర్కారు నియంతృత్వానికి మరో మేధావి బలి

నాగపూర్ జైలు నుంచి తన భర్త విడుదలైన సమయంలో సాయిబాబాతో కలిసి వసంతకుమారి ఆనందం (ఫైల్)

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

ప్రొఫెసర్ జిఎన్ సాయిబాబా గొప్ప మేధావి. ఆయనను మోడీ ప్రభుత్వం అక్రమంగా జైల్లో పెట్టింది. దాదాపు పదేళ్లు ఆయన జైల్లోనే మగ్గిపోయారు. ఆయనపై బనాయించిన కేసులను, అభియోగాలను న్యాయస్థానాల్లో మోడీ సర్కారు రుజువు చేయలేకపోయింది. అందుకే అవి అక్రమ కేసులుగా పలువురు విమర్శిస్తున్నారు. మోడీ సామాన్య ప్రజలపై ఆర్థిక దాడి ఏ విధంగా చేస్తోందో, దేశంలోని మేధావులు, హక్కుల కార్యకర్తలపైనా వారి గొంతెనొక్కే అణచివేతపూరిత దాడి చేస్తోంది. సాయిబాబాకు మావోయిస్టు పార్టీతో సంబంధాలున్నాయనే ఆరోపణతో తొలిసారి 2014లో మహారాష్ట్ర పోలీసులు అరెస్టు చేశారు. ఉగ్రవాద కార్యకలాపాల నిరోధక చట్టం (యుఎపిఎ) సెక్షన్ల కింద ఆయనపై అభియోగాలు నమోదు చేశారు. 2014 నుంచి 2016 వరకు జైల్లో ఉన్నారు. ఆ తరువాత ఆయనకు బెయిల్ మంజూరు కావడంతో విడుదల అయ్యారు. ఈ కేసును 2017 వరకు విచారించిన గడ్చిరోలి జిల్లా సెషన్స్ కోర్టు సాయిబాబాతో పాటు మరో ఐదుగురికి జీవిత ఖైదు శిక్ష విధించింది. అప్పుడు మళ్లీ రెండో సారి ఆయనను అరెస్టు చేసి జైల్లో పెట్టారు. 2017 మార్చి నుంచి ఆయన నాగ్‌పూర్ సెంట్రల్ జైలులోని 'అండా సెల్'లో ఏకాంతచెరలో ఉన్నారు. దీంతో 2021 ఫిబ్రవరిలో ఆయనను అసిస్టెంట్ ప్రొఫెసర్ పదవి నుంచి తొలగించారు.

గడ్చిరోలి జిల్లా సెషన్స్ కోర్టు వెలువరించిన జీవితఖైదు తీర్పుపై ముంబాయి హైకోర్టులో సాయిబాబా అప్పీల్ చేశారు. యుఎపిఎ కేసులో పోలీసులు విధివిధానాలు పాటించలేదని తెలిపారు. ప్రాసిక్యూషన్ ఆరోపణలపై ఎటువంటి ఆధారాలు చూపించలేకపోయింది. ముంబాయి హైకోర్టు 2022 అక్టోబరు 14న సాయిబాబాపై కేసును కొట్టివేసింది. సాయిబాబాతో పాటు మరో ఐదుగురిని నిర్దోషులుగా ముంబాయి కోర్టు ప్రకటించింది. వెంటనే, మహారాష్ట్ర ప్రభుత్వం ఆగమేఘాలపై ముంబాయి హైకోర్టు తీర్పును సుప్రీంకోర్టులో సవాల్ చేసింది. సుప్రీంకోర్టు కూడా వెంటనే విచారణకు జాబితా చేసింది. సెలవు రోజు కూడా సుప్రీంకోర్టు పని చేసి ఒక వ్యక్తి మానవ హక్కులకు విరుద్ధంగా, ముంబాయి హైకోర్టు ఇచ్చిన తీర్పును రద్దు చేసింది. సుప్రీంకోర్టు కూడా ఆగమేఘాలపైనే విచారించింది. అప్పుడు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ యుయు లలిత్ ఉన్నారు. ఆయన సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎంఆర్ షాతో ప్రత్యేక ధర్మాసనం ఏర్పాటు చేశారు. ఆ ధర్మాసనం హైకోర్టు తీర్పుపై స్టే విధించింది. ఈ కేసును తిరిగి విచారించాలని ముంబాయి హైకోర్టును ఆదేశించింది. కేసును విచారించిన ముంబాయి హైకోర్టు జిఎన్ సాయిబాబాను నిర్దోషిగా ప్రకటిస్తూ 2024 మార్చి 5న తీర్పు ఇవ్వడంతో మార్చి 8న నాగ్‌పూర్ జైలు నుంచి విడుదలయ్యారు. ప్రొఫెసర్ జిఎన్ సాయిబాబా అరెస్టు, ఆయనను ఢిల్లీ యూనివర్సిటీ ఉద్యోగం నుంచి తొలగించడంతో ఆ కుటుంబం తీవ్ర ఆర్థిక ఇబ్బందులను కూడా ఎదుర్కొంది. అయినప్పటికీ సాయిబాబా సతీమణి వసంతకుమారి రాజకీయ పార్టీల నేతలను, మేధావులను కలుసుకుని తన పోరాటాన్ని కొనసాగించారు. ఆమెకు వామపక్ష పార్టీలు, మేధావులు మద్దతుగా నిలిచారు.

సాయిబాబా జైలు జీవితం కూడా అసాధారణంగానే సాగింది. వికలాంగుడైన ఆయనకు ఎవరో ఒకరి సహకారం కావాలి. కానీ జైలులో ఆయనతో ఎవరినీ కలవనీయకుండా ఒక చీకటి గదిలో బంధించారు. అనారోగ్యానికి గురైనా, ఆయనకు వైద్యం కూడా అందించకుండా అమానవీయమైన చర్యలకు కేంద్రం పూనుకుంది. జైల్లో ఎంత దారుణమైన జీవితాన్ని అనుభవించానో సాయిబాబా కన్నీరుమున్నీరు అవుతూ మీడియాతో చెప్పారు. జైల్లో ఉన్నప్పుడు వచ్చిన అనారోగ్యమే ఇప్పటి ఆయన మరణానికి కారణమైంది. ఇలా గతంలో గిరిజనులకు సేవ చేస్తున్న స్టాన్ స్వామికి జైలులో అనారోగ్యం వస్తే వైద్యం అందించలేదు. ఆయన జైలులోనే చనిపోయారు. సాయిబాబా జైలు నుంచి విడుదలైన ఆరు నెలల తరువాత మరణించారు. మోడీ సర్కారు నియంతృత్వానికి ఇద్దరు మేధావులు బలి అయ్యారు. సాయిబాబా కేసు దేశంలోనే సంచలనమైంది. దేశంలో పౌర హక్కులు, న్యాయ ప్రక్రియకు సంబంధించిన అనేక అంశాలను లేవనెత్తింది.

పేద రైతు కుటుంబం నుంచి...

గోకరకొండ నాగసాయిబాబా 1967లో జన్మించారు. ఆయన మేధావి, రచయిత, మానవ హక్కుల కార్యకర్త, ప్రొఫెసర్. ఆయన ఢిల్లీ యూనివర్సిటీ (డియు)లోని ఆనంద్ కళాశాలలో ఇంగ్లీష్ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసరుగా పనిచేశారు. ఆయన అమలాపురంలో పేద రైతు కుటుంబంలో జన్మించారు. ఇంటికి విద్యుత్ సౌకర్యం కూడా లేదు. ఐదేళ్ల వయసులోనే పోలియో సోకి రెండు కాళ్లు పూర్తిగా దెబ్బతిన్నాయి. స్థానికంగా విద్యాభ్యాసం చేసిన తరువాత అమలాపురంలోని శ్రీ కోనసీమ భానోజీ రామర్స్ కాలేజీ (ఎస్‌కెబిఆర్)లో గ్రాడ్యుయేషన్ పూర్తి చేశారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ (హెచ్‌సియు)లో ఇంగ్లీష్‌లో పోస్టు గ్రాడ్యుయేషన్ పూర్తి చేశారు. ఢిల్లీ యూనివర్సిటీ (డియు)లో పిహెచ్‌డి పూర్తి చేశారు. సుమన్యు సత్పతి మార్గదర్శకత్వంలో 'ఇండియన్ రైటింగ్ ఇన్ ఇంగ్లీష్ అండ్ నేషన్ మేకింగ్: రీడింగ్ ది డిసిప్లిన్' అనే అంశంపై డాక్టరల్ థీసిస్ చేశారు. సాయిబాబాకు గురజాడ అప్పారావు, శ్రీశ్రీ, కెన్యా న్గుగి వా థియోంగో వంటి వారు సాహిత్య ప్రేరణగా ఉన్నారు. తెలుగులో సాయిబాబా తొలి రచనలు సృజన అనే ఇండియన్ మ్యాగ్జిన్‌లో ప్రచురితమైంది. ఆయన రెండు పుస్తకాలు, పదుల కొద్ది ఆర్టికల్స్ రాశారు.

సవాళ్లు ఎదురైనా పోరాటం ఆపలేదు
తమిళనాడు సీఎం స్టాలిన్

'ప్రొఫెసర్ జిఎన్ సాయిబాబా మృతికి సంతాపం తెలియజేస్తున్నా. ఆయన మరణం పౌరహక్కుల ఉద్యమానికి తీరనిలోటు. అణగారినవర్గాలపై జరిగే అన్యాయాలకు వ్యతిరేకంగా గళం వినిపించారు. తన స్వేచ్ఛకు, ఆరోగ్యానికి ముప్పు వాటిల్లినా అవిశ్రాంతంగా పోరాడారు. ఆయన కుటుంబ సభ్యులు, సన్నిహితులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నా' అంటూ 'ఎక్స్'లో పోస్టు పెట్టారు.

సిపిఎం రాష్ట్ర కమిటీ సంతాపం

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ప్రముఖ విద్యావేత్త, పౌరహక్కుల నేత ప్రొఫెసర్ జిఎన్ సాయిబాబా మృతిపట్ల సిపిఎం రాష్ట్ర కమిటీ ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేసింది. ఈ మేరకు ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. సాయిబాబా కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలియజేసింది. భౌతికంగా నడవలేని స్థితిలో చక్రాల కుర్చీకే పరిమితమైన సాయిబాబా.. టెర్రరిస్టు నెపంతో దీర్ఘకాలం ఉపా చట్టం కింద చేయని నేరానికి జైల్లో మగ్గిపోయారని పేర్కొంది. బెయిలుపై విడుదలైన కొద్ది నెలలకే మరణించడం బాధాకరమని తెలిపింది. ఇది సహజ మరణం కాదని, ప్రభుత్వ నిర్బంధ ఫలితమని ఆగ్రహం వ్యక్తం చేసింది. అర్బన్ నక్సల్స్ పేరుతో కేంద్ర ప్రభుత్వం ప్రజాస్వామిక వాదులను, మేధావులను వేధించడం తక్షణం నిలిపివేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది.

కుప్పలు తెప్పలు

- ఎస్‌సి కమిషన్ వద్ద 47 వేల ఫిర్యాదులు
- వేధింపులు, భూ వివాదాలవే అధికం
- సగానికి పైగా యుపి నుంచే
- ఆరు రాష్ట్రాలలోనే 81 శాతం నమోదు

న్యూఢిల్లీ : 2020 నుండి ఇప్పటి వరకూ జాతీయ ఎస్‌సి కమిషన్ (ఎన్‌సిఎస్‌సి) వద్ద 47 వేల ఫిర్యాదులు పెండింగులో ఉన్నాయి. 2020-21లో 11,917, 2021-22లో 13,964, 2022-23లో 12,402 ఫిర్యాదులు నమోదయ్యాయని, ఈ ఏడాది ఇప్పటి వరకూ 9,550 ఫిర్యాదులు వచ్చాయని ఎన్‌సిఎస్‌సి తెలిపింది. ఆర్‌టిఐ కింద పిటిఐ వార్తా సంస్థ ఇచ్చిన దరఖాస్తుకు స్పందనగా ఎస్‌సి కమిషన్ ఈ వివరాలు అందజేసింది. వేధింపులు, భూ వివాదాలు, ప్రభుత్వ రంగాలలో సేవలకు సంబంధించి ఎక్కువ ఫిర్యాదులు అందాయని ఎన్‌సిఎస్‌సి ఛైర్‌పర్సన్ కిషోర్ మక్వానా పిటిఐ వార్తా సంస్థకు తెలియజేశారు.

ఫిర్యాదులపై వేగవంతంగా చర్యలు తీసుకోవడానికి వీలుగా వచ్చే నెల నుండి తాను కానీ లేదా కమిషన్ సభ్యులు కానీ రాష్ట్ర కార్యాలయాలను సందర్శిస్తామని, అక్కడి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిశీలిస్తామని మక్వానా చెప్పారు. తాను వారానికి నాలుగు రోజులు విచారణలు నిర్వహిస్తున్నానని, ప్రజలను కలిసి వారి సమస్యలు వింటున్నానని తెలిపారు. తాను బాధ్యతలు స్వీకరించినప్పటి నుండి తమ కార్యాలయం తలుపులు ప్రజలకు తెరిచే ఉంచామని చెప్పుకొచ్చారు.

హెల్ప్‌లైన్‌కు లక్షలాది కాల్స్

ఉత్తరప్రదేశ్ రాష్ట్రం నుండి అధిక ఫిర్యాదులు అందాయని కమిషన్ సీనియర్ అధికారి ఒకరు చెప్పారు. కమిషన్‌కు ప్రతి రోజూ రెండు మూడు వందలు ఫిర్యాదులు వస్తున్నాయని, వాటిలో చాలా వరకూ రోజుల వ్యవధిలోనే పరిష్కరిస్తున్నామని ఆయన తెలిపారు. ఏ ఒక్క ఫిర్యాదును వదిలేయడం లేదని, అవన్నీ పరిశీలనలోనే ఉన్నాయని అన్నారు. జాతీయ హెల్ప్‌లైన్ ప్రకారం వేధింపులకు సంబంధించి ఎస్‌సి, ఎస్‌టిల నుండి 6,02,177 కాల్స్ వచ్చాయి. వీటిలో 5,843 ఫిర్యాదులు ఉండగా 1,784 పరిష్కార మయ్యాయి. ఉత్తరప్రదేశ్ నుండే సగానికి పైగా...అంటే 3,10,623 కాల్స్ వచ్చాయి. ఈ హెల్ప్‌లైన్‌ను సామాజిక న్యాయం, సాధికారత మంత్రిత్వ శాఖ పర్యవేక్షిస్తోంది.

ఆ ఆరు రాష్ట్రాలలోనే ఎక్కువ

ఎస్‌సి, ఎస్‌టిల (వేధింపుల నిరోధక) చట్టం కింద ప్రభుత్వ తాజా నివేదిక ప్రకారం ఎస్‌సిలపై 13 రాష్ట్రాలలో అత్యధికంగా వేధింపులు జరుగుతున్నాయి. 2022లో వచ్చిన మొత్తం కేసులలో ఈ రాష్ట్రాలకు చెందినవే 97.7 శాతం ఉండడం గమనార్హం. ఈ చట్టం కింద 2022లో నమోదైన 51,656 కేసులలో ఉత్తర ప్రదేశ్ నుండి అత్యధికంగా 12,287 (23.78 శాతం) వచ్చాయి. 8,651 కేసులతో (16.75 శాతం) రాజస్థాన్ రెండో స్థానంలో, 7,732 కేసులతో (14.97 శాతం) మధ్యప్రదేశ్ మూడో స్థానంలో ఉన్నాయి. కేసుల సంఖ్య ఎక్కువగా ఉన్న ఇతర రాష్ట్రాలలో బీహార్ (6,799-13.16 శాతం), ఒడిషా (3,576-6.93 శాతం), మహారాష్ట్ర (2,706-5.24 శాతం) ఉన్నాయి. ఈ ఆరు రాష్ట్రాలలోనే 81 శాతం నమోదయ్యాయి.

గుజరాత్‌లో 5 వేల కోట్ల డ్రగ్స్ స్వాధీనం

అహ్మదాబాద్ : గుజరాత్‌లో దాదాపు 518 కిలోల కొకైన్‌ను పోలీసులు సీజ్ చేశారు. అంతర్జాతీయ మార్కెట్‌లో దీని విలువ రూ.5వేల కోట్లు ఉంటుందని అంచనా. దాదాపు 518 కిలోల కొకైన్‌ను ఓ ఫార్మాస్యూటికల్ కంపెనీ నుంచి స్వాధీనం చేసుకున్నారు. అక్టోబర్ 1న స్పెషల్ సెల్ పోలీసులు ఢిల్లీలోని మహిపాల్‌పుర్‌లోని గోదాంలో సోదాలు జరిపి.. 562 కేజీల కొకైన్, 40కిలోల హైడ్రోపోనిక్ మారిజునాను సీజ్ చేసిన విషయం తెలిసిందే. ఈ నెల 10న ఢిల్లీలోని రమేశ్ నగర్ ప్రాంతంలోని ఓ షాప్‌లో దాడులు చేసి 208 కిలోల కొకైన్‌ను సీజ్ చేసినట్లు పోలీసు వర్గాలు ఇటీవల వెల్లడించాయి. కేవలం 15 రోజుల వ్యవధిలో ఢిల్లీ, గుజరాత్‌లలో దాదాపు రూ.13వేల కోట్లు విలువ చేసే డ్రగ్స్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

గౌరీ లంకేశ్ హత్య కేసులో నిందితులకు హిందూత్వ శక్తుల సన్మానం

బెంగళూరు : జర్నలిస్ట్ గౌరీ లంకేశ్ హత్య కేసులో కీలక నిందితులైన పరశురామ్ వాఘ్‌మోర్, మనోహర్ యదావేలను హిందూత్వ శక్తులు బెంగళూరులో సన్మానించాయి. బెంగళూరు సెంట్రల్ జైలు నుంచి విడుదలైన తర్వాత వారిద్దరినీ శుక్రవారం సన్మానించారు.

నిందితులకు ఈ నెల 9న ప్రత్యేక కోర్టు బెయిల్ మంజూరు చేసింది. ఇరువురు నిందితులు తమ స్వస్థలమైన విజయపురా చేరుకున్న తర్వాత సంఘ్ పరివార్, శ్రీరామ సేన సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించాయని విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. దీనికి సంబంధించిన ఫొటోలు, వీడియోలు ఆదివారం వైరల్ అయ్యాయి.

విజయపురా చేరుకున్న తర్వాత నిందితులు కాళీమాత ఆలయంలో ప్రార్థనలు చేశారు. సంఘ్ పరివార్, శ్రీరామ సేన సభ్యులు వారిని పూలమాలలతో సత్కరించారు. నగరంలోని శివాజీ సర్కిల్‌లో ఉన్న శివాజీ విగ్రహానికి కూడా వారు పూలమాలలు వేశారు. బెంగళూరులోని తన నివాసం ఎదుట గౌరీ లంకేష్‌ను దుండగులు 2017 సెప్టెంబర్ ఐదవ తేదీన కాల్చి చంపారు. ఈ ఘటనకు సంబంధించి పోలీసులు 25 మందిని అరెస్ట్ చేసి ఛార్జిషీటు దాఖలు చేశారు. ఈ కేసులో ఇప్పటి వరకూ 18 మందికి బెయిల్ లభించింది.

గౌరీ లంకేష్ హత్య కేసులో నిందితులను హిందూత్వ సంస్థలు, బిజెపి మద్దతుదారులు సన్మానించడం ఇది మొదటిసారి కాదు. ఈ సంవత్సరం ఆగస్టులో బిజెపి మాజీ ఎంపీ ప్రతాప్ సింగ్ నిందితుడైన నవీన్ ఇంటికి వెళ్లి అతనిని సన్మానించారు. లంకేశ్ హంతకులకు బెయిల్ లభించడంతో బిజెపి నేతలు ఆనందంతో సంబరాలు జరుపుకోవడంపై కాంగ్రెస్ నాయకులు మండిపడ్డారు.

గుణపాఠం నేర్చుకోని కేంద్రం : రాహుల్ గాంధీ

ఢిల్లీ: దేశంలో వరుస రైలు ప్రమాదాలు జరుగుతున్నా కేంద్రం గుణపాఠం నేర్చుకోలేదని ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ విమర్శించారు. ప్రభుత్వం మేల్కొనే సమయానికి ఎన్ని కుటుంబాలు నాశనమవుతాయోనని ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం రాత్రి మైసూరు-దర్భంగా ఎక్స్‌ప్రెస్ రైలు గూడ్స్ రైలును ఢీకొన్న ఘటనపై రాహుల్ గాంధీ ఈ వ్యాఖ్యలు చేశారు. మైసూరు-దర్భంగా రైలు ప్రమాదం బాలాసోర్ రైలు ప్రమాదం పునరావృతమని ఎక్స్‌లో పేర్కొన్నారు. గత ఐదేళ్లలో 200కు పైగా ప్రమాదాల్లో 351 మంది ప్రాణాలు కోల్పోయారు. 970 మంది గాయపడ్డారు.

FORM NO.14
{See Regulation 33(2)}
OFFICE OF THE RECOVERY OFFICER-I
DEBTS RECOVERY TRIBUNAL
(Department of Financial Services, Ministry of Finance, Government of India)
Ground & 1st Floor, 31-31-21, Sri Narayana Bhawan,
Sai Baba Street, Dabagardens, Visakhapatnam-530020.
DEMAND NOTICE
(NOTICE UNDER SECTIONS 25 TO 28 OF THE RECOVERY OF DEBTS & BANKRUPTCY ACT, 1993 AND RULE 2 OF SECOND SCHEDULE TO THE INCOME TAX ACT, 1961)

RC/15/2023 **20.09.2024**

Canara Bank, Madhu Nagar Branch, Vijayawada, Krishna District.
Versus
Sri. Odugu Suresh

To
(CD-1) Sri. Odugu Suresh, S/o Dharma Rao, Vasavi Nagar, D No. 59A-8/12-2, Plot No. 105, Maruthi Co-Op Colony, Funtime Road, Vijayawada, Krishna District-520007.

1. This is to notify that as per the Recovery Certificate issued in pursuance of orders passed by the Presiding Officer, Debts Recovery Tribunal Vishakhapatnam in **OA/898/2019** an amount of **Rs. 39,23,253.55 Ps (Rupees thirty nine lakhs twenty three thousand two hundred fifty three and fifty five paisa only)** along with pendentellite and future interest @ 13.75% p.a. compounded with monthly rests from 26.09.2019 till realization / date of payment and the costs become due against you (Jointly and severally /Fully/Limited).
